విశాలాంధ్ర
ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి
సోమవారం 28 అక్టోబరు 2024 8 పేజీలు

వంటింట్లో దీపావళి..

- తెల్ల కార్డుదారులందరూ అర్హులు..
- మార్గదర్శకాల కోసం ఎదురు చూపు...
- ఒక్కో కుటుంబానికి సంవత్సరానికి రూ.2481 లబ్ధి

విశాలాంధ్ర బ్యూరో ఏలూరు: నిరుపేద కుటుంబాలకు దీపావళి ముందే వచ్చింది.గత ఎన్నికల్లో తెదేపా కూటమి ఇచ్చిన మరో హామీని నెరవేర్చింది. దీపావళి నుంచి దీపం పథకం కింద వంట గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి మూడు సిలెండర్లను ఉచితంగా ఇవ్వనుంది. ఇందుకు సంబంధించి మార్గదర్శకాలు త్వరలోనే పౌరసరఫరాల శాఖకు అందనున్నాయి. ప్రతి సిలిండర్ ధర రూ.827గా ఉంది. ఏడాదికి మూడు సిలిండర్లు అంటే ఇప్పుడున్న ధరల ప్రకారం ఒక్కో కుటుంబానికి రూ.2,481 ఆదా అయినట్లే. భారీ రాయితీతో కూడిన పథకం కావడంతో రాయితీ సిలిండర్లు నల్ల బజారుకు తరలిపోకుండా ఉండేలా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకోనుంది. జిల్లాలో గ్యాస్ వినియోగదారులు ఈ కేవైసీ చేయించుకుంటున్నారు. ఒక్కో ఏజెన్సీ పరిధిలో సగానికి పైగానే ఈ ప్రక్రియ పూర్తయిందని యంత్రాంగం చెబుతోంది. ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రాగానే తదుపరి చర్యలు చేపట్టేందుకు సమాయత్తమవుతోంది. నేటి నుండి వంటగ్యాస్ బుక్ చేసుకోవచ్చని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈనెల 31న బుక్ చేసుకున్నా ఉచితంగానే ఇస్తారు. సిలిండర్ అందుకున్న రెండు

▶మిగతా 2లో..

హర్షం

పేదల కుటుంబాలలో దీపావళి కాంతులు విరజిమ్మేలా చేయడానికి కూటమి ప్రభుత్వం రంగం సిద్ధం. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో కీలకమైన ఉచిత సిలిండర్ పథకం అమలుకు దీపావళి పండగ రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా పేద కుటుంబాలకు ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేయనున్నారు. ఈ పథకానికి తెల్ల రేషన్ కార్డుదారులు గ్యాస్ కనెక్షన్ కలిగివుండాలి అదేవిధంగా ఆధార్ కార్డుదారులు అర్హులు కానున్నారు. ఇకనుంచి ఇంటి ఖర్చులో భాగమైన సిలిండర్ ఖర్చు లేకుండా ప్రభుత్వం చర్యలు ఫలితంగా వారికి ఆర్థికంగా కొంత ఉపశమనం కానుంది. దీంతో మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

త్రిపుర గవర్నర్ ఆక్వా సాగు పరిశీలన

విశాలాంధ్ర -భీమవరం: రెండు రోజుల భీమవరం పర్యటనలో భాగంగా త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ఆదివారం భీమవరం రూరల్ దొంగపిండి, లోసరి, తుందుర్రు గ్రామాల్లో ఆక్వా సాగు, సీడ్, ఫీడ్ పరిశ్రమలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మతో కలిసి మీడియాతో మాట్లాడుతూ త్రిపుర అక్షరాస్యతలో ప్రధమ స్థానంలో ఉందని కష్టపడే తత్వం కలవారిని పేర్కొన్నారు. భీమవరం నుంచి ఆక్వా, పౌల్ట్రీ ఉత్పత్తులు త్రిపురకు వస్తాయని వాటిని సంస్థాగతంగా అక్కడ పంచుకోవటానికి అవకాశాలు పరిశీలిస్తున్నామన్నారు. త్రిపుర భౌగోళిక పరంగా పెద్ద పరిశ్రమలు స్థాపించడానికి ఇబ్బందికరమన్నారు. అక్కడ ఆక్వా సాగు చిన్న చిన్న కమతాలని, అందుకే ఉత్పత్తి సామర్థ్యం తక్కువని తెలిపారు. త్రిపుర లోని మెగా పుడ్ పార్కులు తక్కవ సామర్థ్యంతో పనిచేస్తున్నాయని, ఇక్కడి గోదావరి మెగా ఆక్వా పుడ్ పార్క్ లక్ష్యాలను చేరుకుందని ప్రశంసించారు. ఇక్కడి డెల్టాలో పెద్ద పెద్ద కమతాలని, ఉత్పత్తి సామర్థ్యం ఎక్కువేనని ఇక్కడి పరిస్థితులను

▶మిగతా 2లో..

రాజకీయాల్లో ఉండే అర్హత జగన్‌కు లేదు

గత ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం సున్న : మంత్రి రామానాయుడు

విశాలాంధ్ర - పాలకొల్లు: ధన దాహంతో తల్లిని,చెల్లిని కూడా కోర్టుకీడ్చిన జగన్‌కు ప్రజాస్వామ్యంలో, ముఖ్యంగా రాజకీయాల్లో ఉండే అర్హత లేనే లేదని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. ఆదివారం పాలకొల్లు నియోజకవర్గం ఆగర్తి పాలెం, ఆగర్రు గ్రామాల్లో రూ.1కోటి 13 లక్షల విలువైన అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఆగర్రు, ఆగర్తిపాలెం గ్రామాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై మంత్రి నిమ్మలకు అడుగడుగునా హారతులు పడుతూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ తల్లి పట్ల గౌరవంతో మెలగడం, చెల్లిని ప్రేమగా బాధ్యతగా చూసుకోవడం మన దేశ సంస్కృతి అన్నారు. అటువంటి మానవతా విలువలు మచ్చుకు కూడా తెలియని జగన్‌కు అనుబంధం ఆప్యాయత వంటివి ఏకోసానా లేవన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సున్నా అని మంత్రి తెలిపారు. జగన్ ఐదేళ్ల పాలనలో ఇసుక, లిక్కర్, గనులు, విలువైన భూముల ద్వారా 8లక్షల కోట్ల ఆస్తి అక్రమంగా అర్జించారన్నారు. జగన్ ప్రభుత్వం రూ.14 లక్షల కోట్ల అప్పుతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తే నేడు ఎన్డీఏ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంతో ముందుకు వెళుతుందన్నారు. చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా ఫించన్ సొమ్ము పెంపు, డీఎస్సీ, అన్న క్యాంటీన్, ఇన్పుట్ సబ్సిడీగా హెక్టార్‌కు 25వేలు అమలు

▶మిగతా 2లో..

ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజలపై భారం మోపడం తగదు

- కాకినాడ జిల్లాకు మరో మంత్రి కావాలి
- ఉప ముఖ్యమంత్రి కాకినాడ జిల్లాప్రజలకు అందుబాటులో లేరు
- బెల్ట్ షాపులులను నియంత్రించండి
- ఉచిత ఇసుక బోగస్
- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు

విశాలాంధ్ర - కాకినాడ : రాష్ట్ర ప్రజలపై రూ.6072 కోట్ల విద్యుత్ చార్జీలు భారం మోపారని ఈ భారాన్ని ప్రజలు భరించలేరని ఇదే ఇలానే కొనసాగితే 2003 సంవత్సరంలో కరెంట్ చార్జీలు పెంపు వల్లే ఆనాడు టీడీపీ ప్రభుత్వం ఓడిపోయిందని నేడు మరల భారం మోపితే అది పునరావృతం అవుతుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు హెచ్చరించారు. ఆదివారం స్థానిక రేచర్ల పేట సీపీఐ జిల్లా కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు మేము అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు తగ్గిస్తానని చెప్పి నేడు అధికారంలోకి రాగానే ట్రూ ఆఫ్ చార్జీలు ప్రజలపై మోపడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా ఈ భారాన్ని ప్రభుత్వం భరించాలని మధు డిమాండ్ చేశారు. కాకినాడ జిల్లా కొత్తగా ఏర్పడిందని ఈ జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి సాధించాలని జిల్లా సమగ్ర అభివృద్ధి, సమస్యలపై జిల్లా మంత్రితో మాట్లాడదామంటే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కాకినాడ జిల్లా ప్రజలకు అందుబాటులో లేరని ముఖ్యమంత్రి దీనిపై ఆలోచించి జిల్లాకు మరో మంత్రి ఇవ్వాలని అప్పుడే కాకినాడ జిల్లా ప్రజలకు మంత్రి అందుబాటులో

▶మిగతా 2లో..

దీపావళి

(1వ పేజీ తరువాయి)

రోజులలో లబ్ధిదారుల ఖాతాలకు రాయితీ సొమ్ము జమ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

లబ్ధిదారులు గందరగోళం...

దీపావళి పండుగ నుంచి ఉచిత గ్యాస్ పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ పథకానికి ఎవరు అర్హులు, గ్యాస్ బుకింగ్ ఎలా అనే మార్గదర్శకాలు విడుదల కాలేదు. సమయం దగ్గర పడుతున్నా ఇంకా మార్గదర్శకాలు విడుదల కాకపోవ డంతో గ్యాస్ సిలిండర్లు ఎవరు చేసు కోవాలనే గందరగోళం నెల కొంది. తెల్లరేషన్ కార్డుదారులు, గ్యాస్ కనెక్షన్, ఆధార్ కార్డు లింకైనా లబ్దిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్ సౌకర్యం అందే అవకాశాలు ఉన్నాయి.

పేద వర్గాలకు ఊరట...

దీపావళి నుంచి ఉచిత గ్యాస్ పథకం అమలులోకి వస్తోందని రాష్ట్ర ప్రభు త్వం ప్రకటించడంతో ఉచిత గ్యాస్ విషయంపైనే చర్చలు కొనసాగుతు న్నాయి. ఉచిత గ్యాస్ కోసం తెల్ల కార్డుదారులు ఎదురు చూస్తున్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ ఉచితంగా లభిస్తే తమకు గ్యాస్ భారం తప్పుతుందన్న భావన వారిలో ఆనందం కనిపిస్తోంది. చిన్న కుటుం బాల వారికి ఈ మూడు గ్యాస్ సిలిం డర్లు ఏడాదికి సరిపోతాయని చెబుతు న్నారు. అదనంగా గ్యాస్ సిలిండర్ కావాలంటే సొమ్ములు చెల్లించాల్సి ఉంటుందంటున్నారు.

పోలీసులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి :ఎస్పీ

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : పోలీసులు విధి నిర్వహణతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహించినప్పుడే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధించి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించగలుగుతారని ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ఆదివారం ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద గల పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిషోర్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని ఆశ్రమ హాస్పిటల్స్, ఆంధ్ర హాస్పిటల్, స్టాట్ డెంటల్, శ్రీ డెంటల్, వాసన్ ఐకేర్ వైద్యాధికారులు, అనేక వైద్య సంస్థలు పాల్గొని సిబ్బందికి ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు సరఫరా చేసినట్లు చెప్పారు. అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిషోర్కు బిపి వైద్య పరీక్షలను వైద్యులు నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని నిర్వహణకు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ శ్రీ ఎన్ సూర్యచంద్రరావు, ఏఆర్ అదనపు ఎస్పి

ఎస్ఎస్ ఎస్.శేఖర్, ఏఆర్ డిఎస్పి శ్రీహరి, ఆర్ఐ పవన్ కుమార్, పోలీస్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు, ఏలూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, హెూమ్ గార్డ్ ల కుటుంబ సభ్యులు, రాష్ట్ర పోలీసు అధికారుల సెక్రెటరీ నాని, జిల్లా పోలీసు అధికారులు సంఘం సభ్యులు నాగేశ్వరరావు, శానం రమేష్ బాబు పాల్గొన్నారు.

అర్హత జగన్‌కు లేదు (1వ పేజీ తరువాయి)

చేశారన్నారు. వచ్చే సంక్రాంతి లోపు ప్రతి పల్లెలో అభివృద్ధి ప్రతి ఒక్కరి కళ్ళకు కనిపించేలా ఎన్డీఏ ప్రభుత్వం రూ.4500 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. గత జగన్ ఐదేళ్ల పాలన లో గ్రామపంచాయతీల్లో చిల్లిగవ్వలేక పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యం అయిందన్నారు.గ్రామ పంచాయతీలలో కనీసం ముగ్గు చల్లేందుకు,చెత్త ఎత్తేందుకు,ఫిల్టర్ బెడ్ లో ఇసుక మార్పిడి వంటి పనులకు కూడా నోచుకోలేదన్నారు.వైసిపి ప్రభుత్వంలో పంచాయతీ సర్పంచులను బిక్షాటన చేసుకునే స్థితికి తీసుకువచ్చారని,నేటి తెలుగుదేశం ప్రభుత్వం తల ఎత్తుకునేలా సర్పంచ్ లకు గత గౌరవం తిరిగి తీసుకువచ్చిందన్నారు.ఆగర్తిపాలెం గ్రామంలో రూ.98లక్షలతో నేరుగా సురక్షిత మంచినీరు సరఫరా,30 లక్షలతో సిమెంట్ రహదారులు, ఆగర్రులో లక్షలాది రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో హౌసింగ్ డీఈ త్రిమూర్తులు, హౌసింగ్ ఏఈ శ్రీనివాస్ పంచాయతీరాజ్ డిఇ స్వామి పంచాయతీరాజ్ ఏఈ వి. శ్యాంబాబు ఎమ్మార్వో ఎడ్ల దుర్గా కిషోర్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రమణ, లైన్మెన్ ఏఈ శ్రీనివాస్, ఎంపీడీవో సిహెచ్ ఉమామహేశ్వరరావు, ఈవోపీఆర్డి మూర్తి బాబు, సర్పంచ్ కావలి సూర్య కుమారి, కోడి విజయభాస్కర్, పాముల రజిని కుమార్,రాయి ప్రసాద్, చెల్లబోయిన సహదేవుడు, రాచమల్ల మీరయ్య, అందెకోటి వీరభద్రం బిజెపి నాయకులు వెంకటరమణ, నన్నబోయిన సత్యనారాయణ,నున్నబోయిన ప్రసాదు,మేడిది జాన్ డేవిడ్ రాజు,శ్రీరెడ్డి బాబులు, విప్పర్తి చిరంజీవి రావు, ఉంగరాల నరసింహారావు, గిడుగు కిరణ్, కోరవాసు, దేవరపల్లి రామకృష్ణ, కలిదిండి శ్రీనివాసరాజు, అర్జున్ రాజు, కాకిలేటి రామారావు, పంచగళ్ల సైమన్, చింతాడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సాగు పరిశీలన (1వ పేజీ తరువాయి)

అధ్యాయనం చేయడానికి త్రిపుర నుంచి అధికార బృందం తనతో పాటు వచ్చిందన్నారు. తొలుత గవర్నర్ ఆనంద గ్రూప్స్ లోని సీడ్, ఫీడ్, ఫౌల్ట్రీ పరిశ్రమలను పరిశీలించారు. ఆక్వా రైతులను కలిసి సాగు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేంద్రం సౌజన్యంతో నెలకొల్పిన తుందుర్రులోని గోదావరి మెగా ఆక్వాఫుడ్‌పార్క్‌ను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఆనంద గ్రూప్స్ చైర్మన్ యు.కె.విశ్వనాధ రాజు, జోగిరాజు, రామకృష్ణం రాజు తదితరులు పాల్గొన్నారు.

భారం మోపడం తగదు

(1వ పేజీ తరువాయి)

ఉంటారని మధు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా సమగ్ర భృతి కోసం అన్ని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలతో ఒక సమావేశం ఏర్పాటు చేయాలని మధు విజ్ఞప్తి చేశారు. నూతన మద్యం పాలసీలో భాగంగా ప్రతి పేటలో బెల్ట్ షాపులు ఎక్కువయ్యాయని దీనివల్ల ఆయా వార్డుల్లో మహిళలు తిరగడానికి ఇబ్బందిగా ఉందని బెల్ట్ షాపులను ఎత్తివేయాలని ప్రభుత్వం నియంత్రించాలని మధు కోరారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కే బోడకొండ మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతు న్నాయని ధరలను అదుపు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇప్పటికీ కూరగాయలదారులు, మంచి నూనె, అపరాలు చాలా ఎక్కువగా ఉన్నాయని పేద మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక పాలసీ బూటకం అని, ఆన్‌లైన్ కన్నా ఎక్కువ ఆఫ్‌లైన్ మార్కెటింగ్ జరుగుతుందని, ఉచిత ఇసుక పాలసీలో భాగంగా ట్రాక్టర్లతో ఇసుక ఉచితంగా పట్టుకు వెళ్లొచ్చని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పిన ఆయా ప్రాంతాల ప్రజా ప్రతినిధులే ట్రాక్టర్లులతో ఇసుకను తరలించి లారీలుపై వేసుకుని బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి జిల్లాలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఇసుకపై ప్రత్యేక చలానా కౌంటర్ ఏర్పాటు చేయాలని, ఇసుక యార్డులు ఏర్పాటు చేయాలని, ఇసుక ఇతర రాష్ట్రాలకు తరలించకుండా చెక్‌పోస్టులు పెట్టి నియంత్రించాలని, ప్రతి సామాన్యులకు, భవన నిర్మాణ కార్మికులకు ఇసుక అందుబాటులో వుండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, ఇసుకపై అధిక ధర నియంత్రించకపోతే భవన నిర్మాణ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ చేపడతామని వారన్నారు. ఇంకా ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కే సత్యనారాయణ, టి అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

HINDUJA HOUSING FINANCE

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, అన్నాసలై, సైదాపేట్, చెన్నై-600 015, CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com, ప్రాంతీయ కార్యాలయం: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నం.54-20-10/1ఎ, ప్లాట్ నం: 43, 3వ అంతస్తు, ఎస్బిఐ బ్యాంక్ ఎదుట, మెయిన్‌రోడ్డు, గురునానక్ కాలనీ, విజయవాడ-520 008.

అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా.. హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్) అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 3తో చదివే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి నోటీసులో ప్రస్తావించిన బకాయి మొత్తాన్ని సదరు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసిందిగా కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) లకు పిలుపు నిస్తూ అధీకృత అధికారి ద్వారా డిమాండ్ నోటీసు(లు) జారీ చేయడమైనది. రుణగ్రహీత బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8తో చదివే చట్టం యొక్క సెక్షన్ 13 లోని ఉప సెక్షన్ (4) కింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తులను దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. హామీ పెట్టబడిన ఆస్తిని విడిపించు కోడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉపసెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీత'లను కోరడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నిర్వహించరాదని, ఈ ఆస్తితో ఏదేని లావాదేవీలు ఈ కింద పేర్కొన్న బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీకి గాను హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ చార్జికి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

వ. సం.	రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు	డిమాండ్ నోటీసు తేదీ & బాకీ మొత్తం	స్వాధీనత తేదీ
1	1. శ్రీ సూర్యప్రకాశం వామిశెట్టి తండ్రి చంద్రయ్య (రుణగ్రహీత), 2. శ్రీమతి భాగ్యలక్ష్మి వామిశెట్టి, భర్త సూర్య ప్రకాశం (సహ-రుణగ్రహీత) 3. శ్రీ నాగబాబు వామిశెట్టి, తండ్రి సూర్య ప్రకాశం (సహ-రుణగ్రహీత), 4. శ్రీ అంజనేయులు వామిశెట్టి, తండ్రి సూర్యప్రకాశం. అందరూ నివసించునది: ఆర్/ఓ. డోర్ నం:2-127, పుట్లగట్ల గూడెం, జంగారెడ్డిగూడెం మండలం, దేవులపల్లి, పశ్చిమగోదావరి, ఎ.పి.-534451. లోన్ అక్కౌంట్ నం. : AP/VWD/BENZ/A0000000189	20/06/2024 & రూ.18,82,280/- (పద్దెనిమిది లక్షల ఎనభైరెండు వేల రెండువందల ఎనభై రూపాయలు మాత్రమే)	22.10.2024
	హామీగా పెట్టిన ఆస్తి (స్థిర ఆస్తి) వివరాలు : పశ్చిమగోదావరి జిల్లా, జంగారెడ్డిగూడెం సబ్-రిజిస్ట్రార్, జంగారెడ్డిగూడెం మండలం, పుట్లగట్లగూడెం గ్రామ పంచాయతీ, గురువాయ్‌గూడెం గ్రామం యొక్క అసెస్‌మెంట్ నం.329, డి.నం. 4-29 ఆధారంగా ఆర్.ఎస్.నం: 174/3సిలో 392 చదరపు గజాలు లేదా 329 చదరపు మీటర్ల విస్తీర్ణంతో ఉన్న ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: ఏలూరు-జంగారెడ్డిగూడెం రోడ్డు, పడమర: పంటకాలువ, ఉత్తరం: వి.తమ్మారావు ఆస్తి, దక్షిణం: చల్లారి సత్తయ్య ఆస్తి.		

ప్రదేశము : పశ్చిమగోదావరి, తేదీ : 28.10.2024 సం/- (అధీకృత అధికారి), హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర. సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

స్థిర ఆస్తుల విక్రయం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)తో చదివే సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిర ఆస్తుల ఇ-వేలం విక్రయ నోటీసు.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టు పెట్టబడిన ఈ కింద ప్రస్తావించిన స్థిర ఆస్తులు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనంలోకి తీసుకోవడమైనది. సదరు హామీగా పెట్టిన ఆస్తులను 'ఎచ్చట ఉన్నది ఉన్నట్లు', "ఏమేమంటే అది', 'అక్కడ ఉన్నది ఏమైనా' ప్రాతిపదికపై ఇ-వేలం ద్వారా విక్రయించబడునని ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు(లు)కు నోటీసు ఇవ్వడమైనది.

మేము https://sarfacsi.auctiontiger.net వెబ్‌సైట్ ద్వారా బహిరంగ ఇ-వేలం నిర్వహించబోతున్నామని సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వ. సం.	ఎకౌంట్ నం. మరియు రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, తనఖాదారుల పేరు	13(2) సెక్షన్ కింద డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి & తేదీ మరియు భౌతిక స్వాధీనత తేదీ	ఆస్తి/ఆస్తుల యొక్క వివరాలు	రిజర్వు ధర, ధరావత్తు సొమ్ము డిపాజిట్ (రూ.లలో)	ఇ-వేలం తేదీ మరియు సమయం, ఇఎండి సమర్పణకు చివరి తేదీ, తనిఖీ తేదీ
1.	HL0000000042349 నాగేశ్వరరావు ధనాల (మరణించినప్పటి నుండి) చట్టబద్ధ వారసులందరూ (రుణగ్రహీత), సరోజిని ధనాల భర్త లేటు శ్రీ నాగేశ్వరరావు ధనాల (సహరుణగ్రహీత) మరియు శ్రీ నాగేశ్వరరావు ధనాల (మరణించినప్పటి నుంచి) చట్టబద్ధ వారసురాలు, దివాకర్ ధనాల తండ్రి లేటు శ్రీ నాగేశ్వరరావు ధనాల (సహరుణగ్రహీత) మరియు శ్రీ నాగేశ్వరరావు ధనాల (మరణించినప్పటి నుంచి) చట్టబద్ధ వారసులు శ్రీ/శ్రీమతి సత్యావతి తండ్రి లేటు శ్రీ నాగేశ్వరరావు ధనాల, శ్రీ నాగేశ్వరరావు ధనాల (మరణించినప్పటి నుంచి) చట్టబద్ధ వారసురాలు	డిమాండ్ నోటీసు తేదీ : 20-ఏప్రిల్-24 & మొత్తం 16-ఏప్రిల్-24 నాటికి రూ.2229458 + వడ్డీ, వ్యయం వగైరా & 31-ఆగస్టు -24	ఆర్.ఎస్.నం. 13పి/2ఎ, డోర్ నం.2-144 దగ్గర, రఫ్ ప్లాన్‌పింట్ నం. 7, భీమవరం సబ్ జిల్లా, తాడేరు గ్రామ ఏరియా, తాడేరు గ్రామం, తాడేరు, భీమవరం మండలం, పశ్చిమగోదావరి జిల్ల, ఆంధ్రప్రదేశ్-534202, 135.11 చదరపు గజాలు.	రూ.2100000/- రూ.210000/-	27-నవంబరు-24, సమయం: ఉ.11.00 గం. నుంచి సా.4:00, 26-నవంబరు-24 సా.5:00 గం. వరకు. 07-నవంబరు-24

1. ఆసక్తిగల పార్టీలు / బిడ్డర్లు అందరూ https://sarfaesi.auctiontiger.net వెబ్‌సైట్‌ను సందర్శించవలసిందిగా అభ్యర్థించడమైనది. ఇ-వేలంపై వివరాలు, సహాయం, విధానం మరియు ఆన్‌లైన్ శిక్షణ కోసం, కాగోరు బిడ్డర్లు ఎం/ఎస్. ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఆక్షన్ టైగర్)ను సంప్రదించవచ్చు. చిరునామా: ప్రధాన కార్యాలయం: బి-705, వాల్ స్ట్రీట్ -2, ఓరియంట్ క్లబ్ ఎదుట, గుజరాత్ కాలేజీ దగ్గర, ఎల్లిస్ బ్రిడ్జ్, అహ్మదాబాద్ - 380 006, గుజరాత్ (ఇండియా). సంప్రదింపు వ్యక్తి : శ్రీ రామ్ శర్మ, కాంటాక్ట్ నంబర్: 8000023297/9265562818/9265562821/079-68136842/6869. ఇమెయిల్ ఐడి: ramprasad@auctiontiger.net , support@auctiontiger.net. 2. ఇ-వేలంలో పాల్గొనడానికి నిబంధనలు మరియు షరతులపై మరిన్ని వివరాల కోసం దయచేసి https://sarfaesi.auctiontiger.net ని సందర్శించండి. 3. ఆస్తి గురించి మరిన్ని వివరాలకు దయచేసి సంప్రదించవలసినంది అధీకృత అధికారి రాజమండ్రి-నేలపల్లి రాజురెడ్డి/సత్యనారాయణ గుంపుల కాంటాక్ట్ నం: 9949600034/9703143434 **సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం ఇది చట్టబద్ధమైన 30 రోజుల విక్రయ నోటీసు కూడా**

తేదీ : 28.10.2024 అధీకృత అధికారి
ప్రదేశము : పశ్చిమగోదావరి వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

క్రీడా పోటీలకు ఏర్పాట్లు : ప్రసాద్ రావు

విశాలాంధ్ర -ఉంగుటూరు : కైకరం హైస్కూల్లో ఈనెల 29న జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ ఖోఖో అండర్ 14, అండర్ 17 విభాగాలలో బాల బాలికల ఎంపికలు జరుగుతాయని, క్రీడా నిర్వాహకులు పాఠశాల ప్రధా నోపాధ్యాయులు గుళ్ళ ప్రసాదరావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఖోఖో పోటీలకు 15 నియోజకవర్గాలు నుంచి 650 మంది క్రీడాకారులు, 40 వ్యాయామ ఉపాధ్యాయులు హాజరు అవుతారని, ఈ క్రీడా పోటీలను ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు ప్రారంభిస్తారన్నారు. ఈ ఖోఖో పోటీలకు వచ్చిన క్రీడాకారులకు, వ్యాయామ ఉపాధ్యాయులకు భోజన వసతి ఏర్పాటు చేశామని, క్రీడాకారులు అందరూ మంగళవారం ఉదయం 9.30 గంటలు హాజరు కావా లన్నారు. ఈ ఖోఖో క్రీడలకు ఆర్గనైజింగ్ సెక్రటరీ గా నాగసుధ వ్యవహరిస్తున్నారని, క్రీడలకు మైదానాన్ని చదును చేసి, గ్రాస్‌కటింగ్ చేసి ఆటలకి అనువుగా ఉండే విధంగా ముస్తాబు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

రంగసాయిని సత్కరించిన త్రిపుర గవర్నర్

విశాలాంధ్ర -భీమవరం: అల్లూరి సీతారామరాజు సేవా సమితి ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహం వద్ద సంఘసేవకుడు రంగసాయిని అభినందించి త్రిపుర గవర్నర్ ఇంద్రసేన రెడ్డి సత్కరించారు. సేవా సమితి అధ్యక్షులు గాదిరాజు సుబ్బరాజు, కార్యదర్శి చెరుకువాడ సుబ్రహ్మణ్య రాజు, ఉద్దరాజు కాశీ విశ్వనాథ రాజు, యువజన సంఘం సమైక్య అధ్యక్షులు కంతేటి వెంకటరాజు, మంతెన రామలింగరాజు (ట్రస్ట్ చైర్మన్ సిహెచ్ ర్యూని), వేగేశ్న రామకృష్ణంరాజు పలువురు వక్తలు రంగసాయి సేవల గురించి గవర్నర్ ఇంద్రసేనరెడ్డికి తెలియజేశారు. సన్మాన గ్రహీత రంగసాయి మాట్లాడుతూ త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. తహశీల్దార్ రవి రాంబాబు పాల్గొన్నారు.

ముగ్గురు పందేంరాయుళ్ల అరెస్టు..

విశాలాంధ్ర - కుక్కునూరు: మండలంలోని పెదరావిగూడెం గ్రామంలో ఆదివారం కోడి పందేల స్థావరంపై కుక్కునూరు సీఐ రమేష్ బాబు ఆదేశాల మేరకు స్థానిక పోలీసులు దాడి చేశారు. పొలగాని శివప్రసాద్, పొలగాని రాంబాబు, కటారి వెంకటేశ్వర్లు అనే పందెపు రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.3500ల నగదుతో పాటు రెండు పందెపు పుంజులను స్వాధీనం చేసుకొని కేసునమోదు చేశారు. ఈ దాడిలో ఎస్.ఐ.రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికులకు ఉచితంగా ఇళ్లు నిర్మించాలి : కన్నబాబు

విశాలాంధ్ర -ఏలూరు: ఏలూరులో మాజీ ఎమ్మెల్యే, సీపీఐ నాయకులు అత్తులూరి సర్వేశ్వరరావు స్థాపించిన ఏఐటీయూసీ అనుబంధ పొగాకు పని వారల సంఘంలో ఉన్న కార్మికులకు ఇళ్ల స్థలాలు లేని వారికి స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించాలని ఏఐటీయూసీ ఏలూరు జిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు స్థానిక శాసన సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం పొగాకు పనివారల సంఘం జనరల్ బాడీ సమావేశం యూనియన్ నాయకులు గోళ్ల నాగేశ్వర రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఇటీవల మరణించిన యూనియన్ అధ్యక్షులు జోగి నాగేశ్వ రరావుకు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతా పం తెలిపింది. జోగి నాగేశ్వరరావు స్థానంలో సంఘం అధ్యక్షుడిగా బి పోతురాజుని సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడు తూ పొగాకు పనివారిలో ఎక్కువమంది అనారోగ్యానికి గురవుతున్నారని వారికి సంబంధించి 50 సంవత్సరాలు పూర్తిగానే వృద్ధాప్య పెన్షన్ ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. పొగాకు వర్తకులు వాళ్ళ దగ్గర పనిచేస్తున్న పొగాకు పనివార్లకు వేతన ఒప్పందాన్ని అమలు చేసి వేతనాలు సక్రమంగా ఇవ్వాలని ఆయన వర్తకులను కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ త్యాగధనుడు అత్తు లూరి సర్వేశ్వరరావు నిర్మాణం చేసిన పొగాకు పనివారల సంఘాన్ని నిర్మాణం పరంగా అభివృద్ధి చేయుటకు సంఘ సభ్యులు కృషి చేయాలని కోరారు. ఈనెల 31న ఏఐటీయూసీ 105వ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా స్థానిక వై.ఎం. హెచ్.ఏ సెంటర్లో ఏఐటీయూసీ పతాకాన్ని ఉదయం గం.9:30లకు ఆవిష్కరించడం జరుగుతుందని డాంగే, వెంకటేశ్వరరావు తెలిపారు. ఆ కార్యక్రమానికి సంఘ సభ్యులు అంతా పాల్గొనాలని వారు కోరారు. సమావేశంలో సంఘం కార్యదర్శి పుప్పాల శ్రీనివా సరావు కోశాధికారి చింతపల్లి కూర్మా రావు, బాపి రాజు, చిన్ని, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర లింగపాలెం: కలరాయనగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆదివారం ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ ఆధ్వర్యంలో ఏలూరు ఆంధ్ర హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. మొదట టీడీపీ సీనియర్ నాయకుడు నందిగం సీతారామ తిలక్ (బాబి) రిబ్బన్ కట్ చేసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వివిధ ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు ఉచిత వైద్య శిబిరానికి తరలివచ్చారు. మధుమేహం, రక్తపోటు జనరల్ వైద్య నిపుణులు డాక్టర్ స్వరూప్ రెడ్డి,స్త్రీ, ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ శృతి, గుండె వైద్య నిపుణులు డాక్టర్ రమేష్ శిబిరానికి తరలివచ్చిన రోగులకు వైద్య పరీక్షలు చేశారు.అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన అవగాహన సదస్సులో ఆరోగ్యపరంగా తీసుకోవలసిన జాగ్రత్తలను వైద్య నిపుణులు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముసునూరి గంగాధర్, రాంబాబు, శ్రీకృష్ణ వరప్రసాద్, నందిగం శ్రీధర్, కొల్లి సుధాకర్, గద్దల సాగర్, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

విశాలాంధ్ర - పెంటపాడు: పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని, అడవులను,చెట్లను నరకకుండా వాటిని పరిరక్షించుకోవాలని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా మానవతా పర్యావరణ పరిరక్షణ కమిటీ చైర్మన్ తాడేపల్లి మోహన్‌రావు పేర్కొన్నారు. పెంటపాడు మండలం బోడపాడు గ్రామమందు మానవతా నెలవారి మండల సమావేశం మండల అధ్యక్షులు మీసాల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ-2 టీవీ.రామకృష్ణ, జిల్లా మానవతా విద్యా కమిటీ చైర్మన్ మరియు పర్యావరణ పరిరక్షణ కమిటీ చైర్మన్ తాడేపల్లి మోహన్‌రావు విచ్చేశారు. టీవీ రామకృష్ణ మాట్లాడుతూ మోహన్‌రావు సేవలను కొనియాడారు. సంస్థ ద్వారా మోహన్‌రావు విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామ్స్,అనాధ వృద్ధులకు భోజనం వసతి కల్పించడం, అనాధ శవాలకు దహన సంస్కారాలు జరిపించడం, పర్యావరణ పరిరక్షణ కొరకు గ్రామ గ్రామాన ఉచితంగా మొక్కలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. మోహన్ రావు మాట్లాడుతూ రానున్న రోజులలో పర్యావరణం పాడయ్యే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని బోడపాడు గ్రామంలో 300 కొబ్బరి మొక్కలు పంపిణీ చేశారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, అంతర్జాతీయ మృదంగ సరస్వతి విద్వాంసులు హనుమంతరావులు మోహన్‌రావు ను దుశాలువాతో కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మానవతా కార్యవర్గ సభ్యులు విప్పర్తి వినాయకుడు, నక్కా సాంబశివరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.వెంకటేశ్వర్లు, టీచర్ బి. రాజా, పి.బి.శ్రీనివాసచార్యులు, గ్రామస్తులు జే. దుర్గారావు, పి.నారాయణ, బండి సురేష్, పాలూరి పరశురాం, మీసాల కృష్ణమూర్తి,తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి గ్యాస్‌కనెక్షన్ ఉండాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : దేశంలో ప్రతి ఇంటికి గ్యాస్ కనెక్షన్ కలిగి ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్దేశమని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. ఆదివారం జీలుగుమిల్లి హెచ్‌పి గ్యాస్ ఆధ్వర్యంలో ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకంలో మంజూరైన 110 మంది లబ్ధిదారులకు ఉచితంగా అందజేశారు. అదేవిధంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో దీపావళి సందర్భంగా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లను ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉభయ పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, జీలుగుమిల్లి జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, జీలుగుమిల్లి, తాటి యాకుల గూడెం సర్పంచులు సిరి జగదాంబ, వనమా రాంబాబు, హెచ్.పీ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్స్ జగదీష్, పైడా దుర్గ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ సభ్యత్వాలు పెంచడానికి నాయకులు కృషి చేయాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: మండలంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు పెంచడానికి నాయకులు కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వర రావు పిలుపునిచ్చారు. తిరుమలదేవిపేట గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి తోట లక్ష్మీనారాయణతో కలిసి ప్రారంభించారు. పార్టీ సభ్యత్వ నమోదును ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని ఆయన తెలిపారు. మండలంలో అధిక సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీఅధ్యక్షులు పారేపల్లి బాబులు, కాల్నీడి వెంకటరత్నం, పండు, తోట శ్రీను, మన్యం దుర్గారావు, ప్రభాకర్, కాసగాని వీర్రాజు, నాగు పాల్గొన్నారు.

త్రిపుర గవర్నర్‌ను సత్కరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -భీమవరం: పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు భీమవరం విచ్చేసిన త్రిపుర గవర్నర్ ఎన్.ఇంద్రసేనరెడ్డిని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులును, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు మర్యాదపూరకంగా కలిసి పుష్పగుచ్చాలు అందచేశారు. ఈ సందర్భంగా వారు రాజకీయాలకు అతీతంగా గత జ్ఞాపకాలు నెమరువేసు కొంటున్నారు. వారి వెంట ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు

నాయి బ్రాహ్మణులకు అవకాశం కల్పించడం అభినందనీయం

విశాలాంధ్ర - కలిదిండి: రాష్ట్ర దేవాలయ పాలక మండలిలో కమిటీ సభ్యులుగా నాయి బ్రాహ్మణులకు అవకాశం కల్పించడం అభినందనీయమని రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు మాజీ ఎంపీటీసీ లంకా. రత్నారావు అన్నారు. ఆదివారం కలిదిండిలో విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు, ఎన్డీఏ కూటమి ప్రభుత్వంకు ధన్యవాదాలు తెలిపారు.

భీమవరంలో టీడీపీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర -భీమవరం: టీడీపీ సభ్యత్వ నమోదు, పునరుద్దరణ కార్యక్రమాన్ని చినరంగనిపాలెంలో జిల్లా టిడిపి అధ్యక్షుడు, ఏపీఐసీసీ చైర్మన్ మంతెన రామరాజు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భీమవరం నియోజకవర్గ టిడిపి పరిశీలకుడుకు రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు, వేంద్ర శ్రీనివాస్, రాష్ట్ర అంగన్వాడీ ద్వాక్రా సంఘాల ప్రధాన కార్యదర్శి మెరగాని నారాయణమ్మ, భీమవరం ఏఎంసీ మాజీ చైర్మన్ ఇందుకూరి రామలింగరాజు తదితరులు నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాలను నిర్వహించారు.

పెద్దపుల్లేరు సర్పంచ్ కరణం పార్వతి టీడీపీలో చేరిక

విశాలాంధ్ర ఉండి: మండల పరిధిలోని పెద్దపుల్లేరు గ్రామ సర్పంచ్ కరణం పార్వతి ఆమె భర్త వెంకటేశ్వర రావు స్వర్గీయ మాజీ మంత్రి కలిదిండి రామచంద్ర రాజు నివాసం వద్ద టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణంరాజు ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు పార్వతి దంపతులను పార్టీ కండువా కప్పి పార్టీలోనికి సాదర స్వాగతం ఆదివారం పలికారు. పార్వతి దంపతులతో పాటు మరో పదముగ్గురు పార్టీలో జాయిన్ కావడంతో వారికి పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు. రఘురామ కృష్ణంరాజు, రామరాజు మాట్లాడుతూ మచ్చలేని రాజకీయ నాయకుడు, అందరికీ ఆదర్శప్రాయుడు స్వర్గీయ మాజీ మంత్రి కలిదిండి రామచంద్ర రాజు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కరిమేరక నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ రాజు సత్తిబాబు, కలిదిండి శ్రీనివా సరాజు, అప్పలరాజు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు ప్రారంభం

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ క్యాంపు కార్యాలయంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఏలూరు ఎంపీ సోదరుడు పుట్టా రవి కుమార్ టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు జిల్లా పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో సభ్యత్వ నమోదును రికార్డు స్థాయిలో చేపట్టేందుకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విస్తృత ఏర్పాట్లు చేసినట్లు రవికుమార్ తెలిపారు. రూ. 100లకు సాధారణ సభ్యత్వం, రూ.లక్ష కడితే వారికి శాశ్వత సభ్యత్వాన్ని తెలుగుదేశం పార్టీ అధిష్టానం కల్పించిందని రవికుమార్ తెలిపారు. 2024 సంవత్సరం నుండి 2026 సంవత్సరం వరకు రూ. 100 సభ్యత్వంతో కార్యకర్తలకు రూ.5 లక్షల ప్రమాద భీమాతో పాటు కుటుంబ సభ్యులకు విద్య, వైద్యం, ఉపాధి కోసం తెలుగుదేశం పార్టీ సాయం అందిస్తుందని రవికుమార్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ క్యాంపు కార్యాలయానికి వచ్చే నాయకులు, కార్యకర్తలు, ప్రజలు టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వంతెన, స్వామి ముఖద్వారం ప్రారంభం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఉండి: 92 సంవత్సరాలు సుదీర్ఘ చరిత్ర గల ఉండి కొత్తపేటకు వంతెన పునర్నిర్మాణం, హిందూ ఆధ్యాత్మికత ఉట్టిపడేలా శ్రీశ్రీశ్రీ రాధా మదనమోహన్ స్వామి ముఖద్వారం ప్రభుత్వము స్థానికుడు నవ్వుడు సురేష్ బాబు ఆర్థిక సహకారంతో నిర్మించటం ఎంతో ఆనందదాయకమని స్థానిక ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు అన్నారు. ఉండి మెయిన్ పంట కాలవపై కొత్తపేట రైల్వే స్టేషన్‌కు వెళ్లే రహదారిపై చిన్న వంతెన వద్ద నూతనంగా పునర్ నిర్మించిన చిన్న వంతెనను, శ్రీ రాధా మదనమోహన్ స్వామి ముఖద్వారమును స్థానిక ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు ఏపీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ టిడిపి జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు చేతుల మీదుగా ఆదివారం ప్రారంభించారు. రఘురామ కృష్ణంరాజు, రామరాజు మాట్లాడుతూ వాహనదారులు బాట చారులు ప్రజలు రాకపోకలు సాగించేందుకు వివిధ సరుకులు రవాణా చేసుకునేందుకు నూతన వంతెన నిర్మాణం ఎంతగానో దోహదపడు తుందన్నారు. అదేవిధంగా 92 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర గల కొత్తపేట వాసులు హిందూ ఆధ్యాత్మికత ఉట్టిపడేలా సుందరమైన రాధా మదన మోహనస్వామి ముఖద్వారం నిర్మాణం చేయటం అభినందినీయమన్నారు. ముఖ ద్వారం ఉండికే తలమానికంగా ఉంటుందని పేర్కొన్నారు. ముఖద్వారం కొత్తపేటకు నూతన శోభను తీసుకొచ్చిందని కొనియాడారు. కొత్తపేటలో శ్రీ రాధా మదన మోహన కృష్ణ ఆలయం షిరిడి సాయిబాబా ఆలయం వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలు ఉండటం వల్ల కొత్తపేట ఆధ్యాత్మికత కేంద్రంగా విరజల్లుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖద్వారం నిర్మాణంలో కీలక పాత్ర, ఆర్థిక సహాయ సహకారాలు అందించిన నవుడు సురేష్ బాబుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఉండి నియోజకవర్గంలో నియోజకవర్గ అభివృద్ధికి దాతలు ముందుకు రావడం హర్షనియమన్నారు. వంతెన నిర్మాణానికి ప్రభుత్వం రూ. 15 లక్షలు ముఖద్వార నిర్మాణానికి సురేష్ బాబు రూ.10 లక్షలు వెచ్చించడం జరిగిందని గుర్తు చేశారు. కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ ముఖద్వార నిర్మాణం అత్యంత అద్భుతంగా ఉందని సురేష్ బాబును అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ జుత్తిగ నాగరాజు టిడిపి మండల అధ్యక్షుడు కరివేరక నాగరాజు జిల్లా కార్యదర్శి జుత్తిగ శ్రీనివాసు, గ్రామ సర్పంచ్ కమతం సౌజన్య బెనర్జీ, నౌవు దు సురేష్ బాబు, మాజీ జెడ్పిటిసి నవుడు వెంకటరమణ, ఉండి జడ్పిటిసి రణస్థల మహంకాళి కనకదుర్గ, మండల పరిషత్ అధ్యక్షులు ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, పరిషత్తు అభివృద్ధి అధికారి రవీంద్ర , ఎంపీటీసీలు, టీడీపీ కార్యకర్తలు, నాయకులు, జనసేన కార్యకర్తలు, నాయకులు, బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

గంగానమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు : శ్రీ గంగానమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఆకాంక్షించారు. ఏలూరులోని అనేక ప్రాంతాల్లో శ్రీ గంగానమ్మ స్నాన సంబర మహోత్సవాలను ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక 36వ డివిజన్ చింతచెట్టు రోడ్డు, 41, 42 డివిజన్ల పరిధిలో, 7వ డివిజన్ ప్రాంతాల్లో నిర్వహించిన శ్రీ గంగానమ్మ అమ్మవారి స్నాన సంబర మహోత్సవాల్లో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయా ప్రాంతాల్లోని అమ్మవార్లకు, పోతురాజు బాబుకు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.. రాష్ట్ర సాహిత్య అకాడమీ మాజీ చైర్‌పర్సన్ పిల్లంగోళ్ళ శ్రీలక్ష్మి, నాయకులు ఆర్నేపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎస్ ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

విశాలాంధ్ర తాడేపల్లిగూడెం: పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకుని ప్రసిద్ధ శైవ క్షేత్రములైన పంచారామాలు అమరావతి, భీమవరం, పాలకొల్లు, సామర్లకోట, ద్రాక్షారామం ఒకే రోజున దర్శించుకునే లాగా ఏపీఎస్ఆర్టీసీ తాడేపల్లిగూడెం డిపో నుండి నవంబర్ నెల 3 , 10, 17, 24, ఆదివారం లలో సాయంత్రం 9 గంటలకు ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు, పల్లె వెలుగు చార్జీ రూ.720, సూపర్ లగ్జరీ ఛార్జీ రూ1200 గా నిర్ణయించడం అయినదని ఏ.పీ.ఎస్.ఆర్టీసీ తాడేపల్లిగూడెం డిపో మేనేజర్ యేలూరి సత్యనారాయణమూర్తి తెలియపరిచారు. ఈ సందర్భంగా పంచారామక్షేత్ర దర్శన గోడపత్రికలను ఆవిష్కరించారు. డిపో మేనేజర్ సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ కార్తీక మాసం పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులు ఏపీఎస్ఆర్టీసీ తాడేపల్లిగూడెం ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. య్యప్ప భక్తులకు శబరిమలై యాత్ర బస్సులు, శివ భక్తులకు శ్రీశైలం ప్రత్యేక బస్సులు ఏర్పాట్లు చేసినట్లు తెలియపరిచారు. మరిన్ని వివరాలకు ,అడ్వాన్స్ రిజర్వేషన్ కు ఈ క్రింది నెంబర్లను సంప్రదించవలెనని కోరి యున్నారు, 9959225488,94909 255 31, 738290 5856,738290 8417 995975 3102. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఏ డి ఎల్ సుధారాణి, డిప్యూటీ ట్రాఫిక్ సూపరింటెండెంట్ సురేష్, సిబ్బంది, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

వైద్యానికి పెద్దపీట : మంత్రి

విశాలాంధ్ర - పాలకొల్లు : పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు మంత్రి కార్యాలయంలో నిరుపేదలైన 11 మందికి ముఖ్యమంత్రి సహాయ సహాయ నిధి కింద రూ. 3.20 లక్షల చెక్కులను రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలైన రోగుల వైద్యానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించకుండా ఎగ్గొట్టిందన్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించు కున్న పేదలు, మధ్యతరగతి వర్గాలకు బిల్లుల చెల్లించవద్దని గత ప్రభుత్వం మానవత్వం కూడా లేకుండా మెమో ఇచ్చారని అన్నారు. గత ఐదేళ్ల పాలనలో ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న పేదలు మధ్య తరగతి వర్గాలు వైద్యానికి డబ్బులు చెల్లించాల్సి వచ్చేదన్నారు. రాష్ట్రాన్ని కష్టాలు నష్టాల్లో నుంచి బయట పడేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కష్టపడు తున్నారని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ నాయకులు పెచ్చెట్టి బాబు, జీవి, కర్నేన గౌరునాయుడు, మహమ్మద్ జానీ, అల్లం తాతాజీ, మామిడిశెట్టి పెద్దిరాజు, ముచ్చర్ల శ్రీనివాస్, చింత సత్తిబాబు, బీరక ప్రసాద్, కోడి విజయభాస్కర్, రాయి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సమాజం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

విశాలాంధ్ర: లింగపాలెం: ప్రజలు శాంతి, సమాధానం, దయతో జీవనం సాగించాలని ఆర్.సి.యం సంస్థల మత గురువు ఆనంద్బాబు కోరారు. ధర్మాజీగూడెంలో పాప విమోచన ప్రార్థనలలో ఈయన ప్రసంగించారు.పాప విమోచన మాసో త్సవాలను ఈ సంస్థ ఆధ్వర్యంలో గ్రామంలో నిర్వహిస్తున్నారు. ప్రపంచ శాంతి కోసం, సమాజంలో అసమానతలు తొలగిపోయేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వీటిని నిర్వహిస్తున్నట్లు ఫాదర్ తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎదుటివారి పట్ల ప్రేమతో ఉండాలని, స్వార్థాన్ని విడనాడాలని కోరారు.

వర్తక గుమస్తాల సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర - పాలకొల్లు : పాలకొల్లు పట్టణం ది. పాలకొల్లు వర్తక గుమస్తాల సంఘం నూతన కార్యవర్గ ఎన్నికకు సంబంధించిన సమావేశం ఆదివారం స్థానిక త్యాగరాజ భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో నూతన అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సుంకర మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శిగా కొలుకులూరి గణపతి సత్య ప్రసాద్, కోశాధికారిగా పప్పుల వెంకట కేశవరావు ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ సంఘ పటిష్టతకు, ఐక్యతకు, అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పొట్టుపోతు శీను, వర్తక గుమస్తాల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మెరుగైన సమాజానికి మానవత

విశాలాంధ్ర మండవల్లి: మెరుగైన సమాజం కోసం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కృషి చేస్తుందని ముఖ్య అతిథులు విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు సూర్యరావు తెలిపారు. మండవల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో మానవతా మండల అధ్యక్షుడు గుడివాడ విజయ గణేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ మానవతా ద్వారా వేల మందికి ఆర్థిక సహాయంతో పాటు వస్త్ర నెలవారి సరుకులు మార్చురీ ఫ్రీజర్ బాక్సులు, ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. మండవల్లి మండలం గన్నవరం గ్రామానికి చెందిన విద్యార్థిని మండపాటి లక్ష్మీ శరణ్య కు లక్ష 75 వేల ఆర్థిక సహాయం చేసినట్లు చెప్పారు. దీనికి సహాయం అందించిన ఎం.డి అడుసుమిల్లి సుబ్రహ్మణ్యంకు అభినందనలు తెలిపారు. కెరీర్ గైడెన్స్ డాక్టర్ సుధాబత్తుల విజయ్ కుమార్, ముళ్ళపూడి సత్తిబాబు పాల్గొన్నారు.

పల్లె పండుగ వారోత్సవాల్లో ఎమ్మెల్యే గోరంట్ల

విశాలాంధ్ర - కడియం : పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా కడియం గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాల యం-4 భవనాన్ని ఎమ్మెల్యే గోరం ట్ల బుచ్చయ్య చౌదరి ప్రారంభిం చారు. అనంతరం స్థానిక పడాల వారి వీధి లో 28 లక్షలతో నిర్మించే సిమెంటు రోడ్డు, దళితవాడలో ఐదు లక్షల తో నిర్మించే డ్రైను కల్వర్టు, స్థానిక మేకల దెబ్బ నుండి చల్లా వారి వీధి వరకు 45 లక్షలతో నిర్మించే సిమెంట్ రోడ్డు పనులకు ఎమ్మెల్యే గోరంట్ల శంకుస్థాపన చేశారు. స్థానిక వాటర్ ట్యాం క్స్ వద్ద ఏర్పాటుచేసిన సభలో ప్రసంగించారు. అనంతరం వేమగిరిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో కడియం ఎంపీడీవో రమేష్, ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్, సర్పంచ్ సత్యవతి ప్రసాద్ స్థానిక టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

ఎర్రమట్టి ధరపై మార్గాని ఆగ్రహం వ్యక్తం

విశాలాంధ్ర - కడియం : నర్సరీలలో ఉపయోగించే ఎర్రమట్టి ధర తగ్గకపో వడంపై రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు మార్గాని సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. నర్సరీలకు మట్టి సరఫరా చేసే వ్యాపారులు అవసరాన్ని అదునుగా చేసు కుని ధరలు పెంచితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పదివేల రూపాయలు ఉండే ఎర్రమట్టిని అమాంతం పదిహేను వేల రూపాయలకు పెంచిన విషయంపై రాష్ట్ర మంత్రులు, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరితో కలిసి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. మైనింగ్ సెస్సు కింద వసూలు చేసే రుసుములో వెయ్యి రూపాయలు మట్టికి ప్రత్యేకంగా తగ్గించి తీసుకుంటు న్నారని మార్గాని పేర్కొన్నారు. అయినప్పటికీ నర్సరీ రైతులకు సరఫరా జరిగే మట్టి ధర ఏమాత్రం తగ్గకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నర్సరీలకు పది నుంచి పన్నెండు వేల రూపాయలకే ఎర్రమట్టి సరఫరా జరిగేలా ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. నర్సరీ రైతుల అవస రాన్ని బ్లాక్ మార్కెట్ గా మార్చి, ఇష్టానుసారంగా అమ్మితే అధికారుల ద్వారా చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఇప్పుడున్న ధర నర్సరీల ఉనికికే ప్రమాదంగా మారిందని, ఈ ధర తగ్గింపుకు ప్రత్యామ్నాయ ఆలో చనలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అసోసియేషన్ తో కలిపి సరైన నిర్ణ యం తీసుకుంటామని మార్గాని సత్యేయనారాయణ పేర్కొన్నారు.

పల్ల వెంకన్న నర్సరీని సందర్శించిన హార్టికల్చర్ విద్యార్థులు

విశాలాంధ్ర - కడియం : వైఎస్సార్ విశ్వ విద్యాలయం పరిధిలోని అనంతరాజుపేట ఉద్యాన కళాశాలకు చెందిన డీఎస్సీ హార్టికల్చర్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఏపీ ఎడ్యుకేషన్ టూర్ లో భాగంగా కడియం మండలం లోని పల్ల వెంకన్న నర్సరీని సందర్శించారు. నర్సరీలో ఉన్న వివిధ రకాల పుష్ప ఫల అలంకృత మొక్కలను పరిశీలించి, యాజమాన్య పద్ధతులు ద్వారా ఏవిధంగా నర్సరీ మొక్కలను అభివృద్ధి చేస్తు న్నారనే చక్కటి విషయాలను తెలుసున్నారు. తాము స్వయంగా వచ్చి నర్సరీని సందర్శించి మొక్కల యొక్క స్థితిగతులు తెలుసుకోవడం ద్వారా తమకు ఈ ఏపీ ఎడ్యుకేషన్ టూర్ చాలా ఉపయోగకరంగా ఉందని విద్యార్థులు అన్నారు. ఈ టూర్లో విద్యార్థులు, ఉద్యాన కళాశాల ఫ్లోరికల్చర్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ టి సుమతి, డాక్టర్ ఎస్వీ రమ్యలక్ష్మి, డాక్టర్ హరి మల్లికార్జున రెడ్డి, డాక్టర్ రవిశంకర్ బాబు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడికి పరిష్కారం

విశాలాంధ్ర - కొవ్వూరు : కొవ్వూరులో ఇటీవల తలెత్తిన నీటి ఎద్దడి సమస్య నానాటికి తీవ్ర తరమవుతుంది. దీంతో ప్రజలు ఇబ్బంది పడుతు న్నారు. ఈ నేపధ్యంలో మున్సిపల్ తెదేపా ఫ్లోర్ లీడర్ చిన్ని కూటమి ప్రభుత్వం ఏర్పడగానే పట్నంలో మంచి నీటి ఎద్దడిపై దృష్టి సారించి గత నాలుగు సంవత్సరా లుగా సమస్య పై పోరాడుతున్నారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వ అధికారులు వచ్చిన తర్వాత ఫ్లోర్ లీడర్ చిన్ని సమస్యల పరిష్కారానికి మరింత వేగ వంతంగా కౌన్సిల్లో దృష్టికి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాన సమస్య అయినా తాగునీటిపై అధికారులు దృష్టి సారించారు. రూ 10 లక్షలతో మున్సిపల్ హెడ్ వర్క్ ప్రధాన ప్రదేశంలో మున్సిపల్ పంపులు సరఫరా లైన్ ఇతరత పనులకు అజెండాలో నిధులు కేటాయించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కొవ్వూరు నూతన ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సురపని చిన్ని మంచినీటి ఎద్దటిపై దృష్టి సారించి అసలు సమస్య మెయిన్ వాటర్ వర్క్ నుంచే మొదలైందని గుర్తించి రేపు జరగబోయే మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో రూ 10లక్షలు కేటాయించి తాగునీటి ఎద్దడికి పరిష్కారం చూపిస్తున్నారు.

పసికందుకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కొవ్వూరు : ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధితో పోరాడుతున్న ఏడు నెలల పసికందుకు తమ వంతుగా 6000 రూపాయల ఆర్థిక సహాయాన్ని ఉభయగోదావరి జిల్లాల డాన్సర్స్ అసో సియేషన్ సభ్యులు అందజేశారు. వివరాల్లోకి వెళ్తే కొవ్వూరు పట్టణం 19వ వార్డు యానాది కాలనీకి చెందిన పొట్లూరి రామచంద్ర దుర్గా దంపతులకు ఇద్దరు ఆడపిల్లల తర్వాత బాబు జన్మించాడు. బాబు పుట్టాడని సంతోషపడిన ఆ కుటుంబంలో పెను విషాదం చోటు చేసుకుంది. బాబు పుట్టిన రెండు నెలల పాటు ఆనందంగా ఉన్న కుటుంబంలో మూడో నెలలో బాబు శ్వాసకోశ సంబంధిత వ్యాధితో ఊపిరి ఆడక ఇబ్బందులు పడు తుంటే ఆ నిరుపేద కుటుంబం తిప్పని ఆసుపత్రి లేదు, ఎక్కడికి వెళ్లినా మీ బాబును బ్రతికించలేమని డాక్టర్లు తేల్చి చెప్పడంతో ఆ తల్లిదండ్రులు లబో దిబోమన్నారు. ఇది తెలుసుకున్న ఉభయగోదావరి జిల్లాల డాన్సర్స్ అసోసియేషన్ సభ్యులు 6వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి తెలిసిన వారి ద్వారా మహేష్ బాబు ఫౌండేషన్ సభ్యుల తో మాట్లాడి బాబుకు ఆపరేషన్ జరిగే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఏడు నెలల పసికందును రక్షించడంలో దాతృత్వం కలిగిన వారు సహకరించాలని ఉభయ గోదావరి జిల్లాల డాన్సర్స్ అసోసియేషన్ సభ్యులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉపయోగపడే జిల్లా ల డాన్సర్స్ అసోసియేషన్ సభ్యులు భాస్కర్ , బాబి, సన్నీ, నటరాజ్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు

ఆభవనాల నిర్మాణం అగమ్య గోచరమే....!

విశాలాంధ్ర - సీతానగరం : సగం పూర్తి అయినా భవనాల పరిస్థితి ఏంటి?. మండల వ్యాప్తంగా ఉన్న పలు గ్రామ పంచాయతీలలో గత ప్రభుత్వంలో లక్షల వేస్తుంది రైతు భరోసాలు, ఏ ఎన్ ఎమ్ సెంటర్లు, పాల ఉత్పత్తి కేం ద్రాలు ఇలా పలు రకాల ప్రభుత్వ భవనాలను గుత్తేదారులు ద్వారా నిర్మాణం చేపట్టారు. కానీ సుమారు 10 నుండి15 భవనాలు నిర్మాణం పూర్తి కాలేదు. లక్షల రూపాయల ప్రజా ధనం వెచ్చించి నిర్మాణం చేసిన భవనాలు నేడు వాటి నిర్మాణం అగమ్య గోచరంగా తయారు అయ్యాయి. వీటి పై అధికారులు, నాయకులు దృష్టి సారించి నిర్మాణం పూర్తి చేసి ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొని రావాలని , నిర్మాణం పూర్తి అయిన భవనాలను పూర్తి స్థాయిలో ఉపయోగంలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు. లక్షల రూపాయల ప్రజాధనం వృథా కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఎమ్మెల్సీ ఓటు నమోదును వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-దేవరపల్లి: గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటరు నమోదు కార్యక్ర మాన్ని మరింత వేగవంతం చేయాలని గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ సువర్ణరాజు పేర్కొన్నారు. ఆదివారం గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ వాటర్ నమోదు నవంబర్ ఆరవ తేదీ వరకు ఉందని ఆయన తెలిపారు. గోపాలపురం నియోజకవర్గం నాలుగు మండలాలకు సంబంధించి 10,000 మంది గ్రాడ్యుయేట్స్ ఓటర్గా నమోదు చేయాలని ఆయన నాలుగు మండలాల జనసేన పార్టీ అధ్యక్షులను కోరారు కూటమి అభ్యర్థిగా రాజశేఖర్ ని అభ్యర్థిగా నిర్ణయించినట్లు తెలిపారు. భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు ఓటర్ నమోదును ఆన్లైన్ ద్వారా ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన అధ్యక్షులు మండల దాకారపు నరసింహమూర్తి గోపాలపురం మం డల ఉపాధ్యక్షులు గణపతి, జనసేన నేతలు మాధవరపు వెంకటేశ్వరరావు, బాల రాము, శివ నాగ ప్రసాద్, సీతారత్న, సూర్యకుమారి, పాండు, సతీష్, అడబాల, జనసేన శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు

గుబ్బలమ్మను దర్శించుకున్న మంత్రి దుర్గేష్

విశాలాంధ్ర - నిడదవోలు : మండలంలోని గోపవరంలో వేం చేసియున్న శ్రీ గుబ్బలమ్మ అమ్మ వారికి ఆదివారం నిర్వహించిన ప్రత్యేక పూజల్లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు దుర్గేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నేడు

విశాలాంధ్ర - నిడదవోలు : నిడదవోలు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం సోమవారం మధ్యా హ్నం 3 గంటలకు స్థానిక మున్సిపల్ సమావేశ ప్రాంగణంలో నిర్వహించబడుతుందని, ఈ సమావే శానికి మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అధ్యక్షత వహిస్తారని మున్సిపల్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో వాయిదా పడిన 14 అంశాలు ఇప్పటి 28 అంశాలు కలిపి చర్చించి అందరి అభిప్రాయాలతో పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని చైర్మన్ భూపతి అది నారాయణ తెలిపారు.

వెంకాయమ్మపేటలో విద్యుత్ స్తంభాలపర్పాటు

విశాలాంధ్ర - కడియం : ప్రతి వీధిలో రాత్రి వేళల్లో వెలుగులు నింపేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు కడియం మండలం కడియ పులంక గ్రామ సర్పంచ్ పాఠంశెట్టి రాంజీ అన్నారు. కడియపులంక శివారు వెంకాయమ్మ పేట మెయిన్ రోడ్ లో సుమారు ఐదు లక్షల రూపాయల పంచా యతీ నిధులతో విద్యుత్ స్తంభాలను ప్రజల సౌక ర్యార్థం ఏర్పాటు చేస్తున్నారు. రాత్రి వేళల్లో గ్రామ వీధులు వీధి లైట్లు లేక అంధకారంలో ఉన్నాయని ఆ ప్రాంతవాసులు సర్పంచ్ రామ్ జీ దృష్టికి తీసుకు వచ్చారు. విద్యుత్ శాఖ అధికారులతో చర్చించి విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ వెల్లడించారు. ప్రతి స్తంభానికి ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజా సమస్యలు స్వీకరణ

విశాలాంధ్ర - సీతానగరం: నేడు రాజానగరం నియోజక వర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యం లో సీతానగరం గ్రామంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అందుబాటులో ఉండనున్నారు. సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యా హ్నం ఒంటిగంట వరకు మండల ప్రజా సమస్యల పై నేరుగా అర్జీలు స్వీకరించనున్నారు. కావున ప్రజ లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాయకులు, అధికారులు కోరుతున్నారు.

క్యాట్ పరీక్షలో చైతన్య పాఠశాల విద్యార్థుల విజయభేరి

విశాలాంధ్ర - దేవరపల్లి, : స్థానిక శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు క్యాట్ పరీక్షలో విజయభేరి మోగించారు. దీనిలో భాగంగా ఎన్ఏటి-14, పి ఎ టి - 12, సాట-20 మంది అనగా 46 మంది సెం కండ్ లెవెల్‌కి అర్హులయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కిషోర్ మాట్లాడుతూ విద్యార్థి జ్ఞానంతో పాటు విజ్ఞానం , విజ్ఞానంతో పాటు సృజనాత్మకత ఉండాలి. అనగా ప్రతీ ఒక్క విద్యార్థిలో దాగి ఉన్న టాలెంట్‌ను వెలికితీయాలి. ఇలా విద్యార్థుల టాలెంట్‌ను గుర్తించడంలో మా పాఠశాల ముఖ్యమైన పాత్ర వహించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఏజియం పార్థసారథి సెకండ్ లెవెల్‌కి అర్హులైన విద్యార్థులకు అభినందలు తెలిపారు

జనసేనలోకి లోక్‌సత్తా నాయకుడు

విశాలాంధ్ర - ఏలేశ్వరం : ఏలేశ్వరానికి చెందిన లోక్ సత్తా నాయకుడు పొట్టా సత్యనారాయణ జనసేన పార్టీలో చేరారు. ఈ మేరకు పొట్టా సత్యనారాయణ కాకినాడ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి (బాబు) జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ సత్తా పార్టీ అధ్యక్షుడు జయ ప్రకాష్ నారాయణ ప్రజా సేవ కోసం ఐఏఎస్ అధికారి పదవిని త్యాగం చేశారని అదే కోవలో పవన్ కళ్యాణ్ కోట్లాది రూపాయలు సంపాదించుకునే అవకాశం ఉన్న సినిమాలను వదిలి ప్రజాసేవకు అంకితమయ్యారన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ వరుపుల తమ్మయ్య బాబు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ లాంటి ఉత్తమ విలువలు ఉన్న నాయకుని సారథ్యంలో పనిచేయడం గర్వకారణమని అన్నారు. సత్యనారాయణతో పాటు మరో 300 మంది జనసేనలో చేరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు పెంటకోట మోహన్, ఏలేశ్వరం వైస్ చైర్ పర్సన్ మసిరపు బుజ్జి, నాయకులు మసిరపు నాగేశ్వరరావు, ఎండి అధికార్, బి కోదండ రాంబాబు ఉన్నారు.

ఘనంగా బంగారమ్మ తల్లి సంబరం

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట బంగారమ్మ తల్లి అమ్మవారి సంబరం అత్యంత వైభవంగా సామర్లకోట పురవీధుల్లో నిర్వహించారు. విచిత్ర వేషధారణలతో ఈ సంబరం అత్యంత సుందరంగా జరిగింది. బంగారమ్మ తల్లి సంబరం నిర్వాహకులు మోటార్ నగేష్, సానిపిల్లి హరిబాబు, మోటూరి లోకేష్, మల్లీ రెడ్డి వెంకటరత్నం, మలిరెడ్డి సత్తిబాబు, మోటూరి ఈశ్వర్రావు, పాలకుర్తి రమేష్, చింతల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ హక్కుల పోరాటయోధుడు సాయిబాబా

విశాలాంధ్ర - అమలాపురం : ఆదివాసీ హక్కుల పోరాటయోధుడు దివంగత ప్రొఫెసర్ గోకరకొండ నాగ సాయిబాబా సంస్మరణ సభ వారి అభిమానులు బంధుమిత్రులు తదితరులు సమక్షం లో అమలాపురం ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన కోకోఫెడ్ అధ్యక్షులు అరిగెల బలరామూర్తి మాట్లాడుతూ ఇటువంటి మేధావి అమలాపురం వాసి కావడం ఎంతో గర్వ కారణం అని, ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన యోదుడని కొనియాడారు. ఆహార కమిషన్ మాజీ సభ్యులు శ్రీనివాస్ మాట్లాడుతూ సాయిబాబ ఎస్‌కేబిఆర్ కళాశాలలో చదివారని అభ్యదయ భావాలతో ఉండేవారని అన్నారు. మాజీ సర్పంచ్ దాసరి అప్పలస్వామి మాట్లాడుతూ దివంగత సాయిబాబ తనకు మంచి మిత్రుడని, కలసి చదువుకున్నామని, ఆయన మరణం తీరని లోటని అన్నారు. ఈ సందర్భంగా సాయిబాబ గురించి ప్రముఖ కవి డాక్టర్ బివివి సత్యనారాయణ రచించిన కవిత "ఈ పాపం ఎవ్వరిది?" అనే కవిత చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి గంగుమళ్ల అన్నపూర్ణ, శ్రీనివాసు, లైన్స్ క్లబ్ అధ్యక్షులు రవణం వేణుగోపాలరావు, మానవ హక్కుల వేదిక సభ్యులు ఆకుమర్తి రవికుమార్, సర్పంచ్ గోకరకొండ వాసు, అడ్వకేట్ ఇక్బాల్, రాజేష్, దాసం గోపి, జి గంగన్న స్వామి, జి వీరేశ్వరరావు, ఈశ్వర రావు, గోకర కొండ నాగేంద్ర పాల్గొన్నారు.

గలాటా సృష్టిస్తే కఠిన చర్యలు : సీఐ

ట్రాన్స్ జెండర్స్‌కు హెచ్చరిక

విశాలాంధ్ర - జగ్గంపేట : పెళ్లిళ్లు, ఫంక్షన్ల వద్దకు వెళ్లి అధిక స్థాయిలో డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసి, గలాటా సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోంటామని సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ ట్రాన్ జెండర్స్‌ను హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ట్రాన్ జెండర్స్‌కు ఆదివారం కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గంపేట సర్కిల్ పరిధిలోని గండేపల్లి మండలం మురారి వద్ద నుంచి, కిర్లంపూడి మండలం సోమవరం గ్రామం వరకు ఉన్నటువంటి ట్రాన్ జెండర్స్ జాతీయ రహదారిని ఆనుకుని ఏ విధమైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడరాదన్నారు. ప్రభుత్వం మీకు అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆ సంక్షేమ పథకాలతో వేరే వృత్తులు చేపట్టి కుటుంబ పోషణ నిమిత్తం ఉపాధిని కల్పించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎస్ఐ టి రఘునాథరావు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదిత్యలో ఉపాధి నైపుణ్య అభివృద్ధి శిక్షణ

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం, ఆదిత్య ఉపాధి నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం నిరహించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాల యం లోని సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో 2013 నుండి 17 వరకు ఉత్తీర్ణులైన పూర్వ విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసారు."ఉద్యోగానికి సిద్ధంగా ఉండటం , ఉపాధి నైపుణ్యాలను ఎలా అభివృద్ధి చేయాలి" అనే అంశంపై కెరీర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రా మ్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమం సాయిదేవన్, ఐఐటి బాంబే, సాఫ్ట్‌స్కిల్స్ ట్రైనర్ మరియు ఇంటీవ్యూ స్పెషలిస్ట్, దేవన్ క్లాస్‌ల వ్యవస్థాపకుడు మరియు యూట్యూబర్‌చే థర్డ్ ఇయర్ (70), ఫోర్త్ ఇయర్ (130) చెందిన విద్యార్థిని, విద్యార్థులతో సదస్సు పాల్గొని పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమములో సాయి దేవన్ మాట్లాడుతూ, కమ్యూనికేషన్ స్కిల్ డెవలప్మెంట్ స్కిల్స్ ఇంప్రూవ్ చేయాలంటే ముందు క్రమ శిక్షణ, ఏమి చెప్పాలని అనుకుంటున్నామో వాటిని స్పష్టతతో విపులీకరించి చెప్పడం, ముఖ్యమైన సారాంశాలను సేకరించటం అలాగే, మాతృభాషతో పాటు ఆంగ్లం, హిందీ, జర్మనీ, స్పానిష్ వంటి కొన్ని ఇతర భాషలపై పట్టు సాధించడం మంచిదని భావ వ్యక్తీకరణ మొదలైనవాటిపై ప్రాక్టీస్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ముఖ్య కార్యదర్శి విభాగాధిపతి డా రామమోహన్ రెడ్డి అలుమ్ని దేవన్‌ను సత్కరించారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలని పీఆర్టీయూ పోస్ట్‌కార్డు ఉద్యమం

విశాలాంధ్ర - కరప : ఉపాధ్యాయులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో తక్షణమే ఐఆర్ అందించి పిఆర్సీ అమలు చేయాలని, సిపిఎస్‌ను రద్దు చేయాలని పిఆర్‌టియు డిస్టిక్ కన్వీనర్ వాకాడ వెంకటరమణ డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చి ఉపాధ్యాయులకు అండగా నిలవాలని ఆయన కోరారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సిపిఎస్ రద్దు చేయిస్తామని హామీ ఇచ్చారని, దీనిని తక్షణమే అమలు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని వాకాడ వెంకటరమణ కోరారు. దీనికోసం పిఆర్‌టియు ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ద్వారా వినతులు తెలియజేయుట జరుగుతుందని వెంకటరమణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా ప్రెసిడెంట్ చెంతాడ ప్రదీప్ కుమార్, కార్యదర్శినూకరాజు, బాపిరాజు, రంగారావు, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భద్రతా ఏర్పాట్లు లేకుంటే చర్యలు తప్పవు

విశాలాంధ్ర - సామర్లకోట : బాణాసంచా దుకాణాల వద్ద పూర్తి భద్రతా ప్రమాణాలు పాటించాలని, లేకుంటే చర్యలు తప్పవని సామర్లకోట తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తయారీదారులు, దుకాణదారులకు షాపుల లైసెన్సులు జారీని ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా అందిస్తుందని, నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. మూడు రోజుల అనుమతి మాత్రమే ఇస్తున్నామన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర - పెదపూడి : మండలంలోని అచ్యుత పుంత్రయంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధమై నిరాశ్రయులైన కుటుంబాలను ఎమ్మెల్యే నల్లమిల్లి రామ కృష్ణారెడ్డి పరామర్శించారు. ఆదివారం అగ్ని ప్రమాదంతో నిరాశ్రయులైన విప్పర్తి రాంబాబు, విజయ్ కుమార్, సుబ్బలక్ష్మి, కర్రిఅప్పల నరసమ్మ, లంక సింహాచలం కుటుంబాలకు కాకినాడ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు, టిఎన్‌టియుసి అధ్యక్షులు పెండ్యం అప్పన్న సౌజన్యంతో అల్పాహారం, భోజనాలు, మాజీ సర్పంచ్ అరిమిల్లి ప్రసాద్ ఒక్కో కుటుంబానికి రూ.2 వేలు, ప్రభుత్వం తరపున కుటుంబానికి 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, కేజీ నూనె ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అందించారు. ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకోంటామని ఎమ్మెల్యే బాధితులకు భరోసాఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

కల్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే సత్యానందరావు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : భక్తుల ఇలవేల్పే కాకుండా కోరిన కోర్కెలు తీర్చే ఏడు శనివారాల దేవుడు వాడపల్లి వెంకటేశ్వర స్వామివారిని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. వాడపల్లి బ్రహ్మోత్సవాలలో భాగంగా అంగరంగ వైభవంగా జరిగిన స్వామి వారి కళ్యాణోత్సవానికి ఎమ్మెల్యే సత్యానందరావు దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా అందరికీ ఉండాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. అంగరంగ వైభవంగా స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహించడానికి కృషి చేస్తున్న నాయకులకు, దేవస్థానం అధికారులకు సత్యానందరావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు, కాయల జగన్నాథం, వెంకటేశ్వరరావు, కంఠంశెట్టి శ్రీనివాస్, మైగపుల గురవయ్య, అశోక్, రాంబాబు పాల్గొన్నారు.

కవిరత్న బీవీవీకి ఘన సత్కారం

విశాలాంధ్ర - అమలాపురం : యానాంకు చెందిన కవి సంధ్య మాసపత్రిక స్వర్ణోత్సవ కార్యక్రమాల్లో భాగంగా యానం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో అమలాపురానికి చెందిన కవి, రచయిత, కళాకారుడు డాక్టర్ బివివి సత్యనారాయణకు ఘనసత్కారం లభించింది. కవి సంధ్య మాస పత్రిక వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శిఖామణి, అధ్యక్షులు దాట్ల దేవదానం రాజు, మధునాపంతులు సత్యనారాయణ, బొల్లోజు బాబా, మార్ని జానకిరాం చౌదరి, వంటి ప్రముఖుల చేతుల మీదుగా, హైదరాబాద్ నుండి విచ్చేసిన ప్రత్యేక ఆహ్వానితురాలు ప్రముఖ రచయిత్రి డాక్టర్ మృణాళిని చేతుల మీదగా కవి సత్కారము జరిగింది. ఆదివారం యానాంలో జరిగిన కవితలను కార్యక్రమంలో కవిరత్న డా బివివి సత్యనారాయణ చదివిన "పంజరంలో శాంతి కపోతం" కవితకు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో సినీ రచయిత కొండూరి రామరాజు, కొల్లాటి పెద్దిరాజు, మోకా రత్నరాజు, జనమిత్ర పత్రికవ్యవస్థాపకులు విష్ణుమూర్తి, కవి బీవీవీని అభినందించారు.

జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట

ఏపీఎంఎఫ్ జిల్లా మహాసభలో ఎమ్మెల్యే ఆనందరావు

విశాలాంధ్ర - అమలాపురం : జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రథమ మహాసభ ఆదివారం అమలాపురం కిమ్స్ మెడికల్ కళాశాల కాన్ఫరెన్స్ హాలులో జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఆనం దరావు హాజరై మాట్లాడారు. గతంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడే దివంగత మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు అమలాపురంలో ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం ఇచ్చారని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. జర్నలిస్టులు వృత్తి నిర్వ హణలో నిష్పక్ష పాతంగా వ్యవహరించాలని, నిబద్ధతతో వృత్తిని నిర్వహించాలని కోరారు. తగిన ఆధారాలతో, నిజా యితీతో వార్తలు అందించే జర్నలిస్టులు ఎల్లప్పుడూ ధైర్యం గా ముంద˘డుగు వేయవచ్చునని ఆనందరావు చెప్పారు. జర్నలిజంలోకి ఒక పార్టీ పత్రిక ప్రవేశించిన తరువాత మీడియా విలువలు దెబ్బతిన్నాయని, ప్రత్యర్థులతో బురద జల్లడమే ఆ మీడియా పనిగా పెట్టుకుందని ఆయన విమ ర్శించారు. శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ మాట్లాడుతూ వచ్చే శీతాకాల సమావేశాలలో జర్నలిస్టుల సమస్యలను మండలి దృష్టికి తీసుకు వస్తానని చెప్పారు. జర్నలిస్టుల సంక్షేమానికి రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు. శాసనమండలి మాజీ చైర్మన్, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్ర హ్మణ్యం మాట్లాడుతూ జర్నలిస్టుల రక్షణ కోసం ఒక ప్రత్యేక చట్టం అవసరమని అన్నారు. ఎపిఎంఎఫ్ ఈ అం శాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్లాలని, టిడిపి పొలిట్ బ్యూరోలో ఈ అంశాన్ని ప్రస్తావించి చట్ట సాధనకు కృషి చేస్తానని చెప్పారు. మహాసభకు అధ్యక్షత వహించిన ఏపీఎంఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి ఢిల్లీ బాబు రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పారు. జిల్లా బిజెపి అధ్యక్షులు యాళ్ళ దొరబాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమానికి చర్యలు చేపడు తున్నాయని చెప్పారు. ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీయ ఉపాధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ జర్న లిస్టుల సంక్షేమానికి ఐజెయు చేస్తున్న కృషిని వివరించారు. ఈ సభలో అమలాపురం మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు మెట్ల రమణబాబు, పెచ్చెట్టి చంద్రమౌళి, నామన రాం బాబు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు, టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ళ వెంకటరమణ, మాజీ ఎంపిపి బొర్రా ఈశ్వరరావు, జిల్లా తెలుగుయువత అధ్యక్షులు చిలువూరి సతీష్ రాజు, రాజోలు నియోజకవర్గ టిడిపి నాయకులు రుద్రరాజు రామలింగరాజు, జనసేన నాయకులు కంచిపల్లి సత్యనారాయణ (అబ్బులు), టిడిపి మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు ప్రసంగించారు. ఎపిఎంఎఫ్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్ రిటర్నింగ్ అధి కారిగా వ్యవహరించి జిల్లా కమిటీ ఎన్నికలు నిర్వహించారు.

ఏపీఎంఎఫ్ జిల్లా కార్యవర్గం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎపిఎంఎఫ్ అధ్యక్షునిగా గుబ్బల రాము (మహా న్యూస్-రామచంద్రపురం), కార్యదర్శిగా కుంపట్ల బాబి(99 టివి- అమలాపురం), కోశాధికారిగా దొమ్మేటి శ్రీనివాస్ (ఐ న్యూస్- రాజోలు), ఉపాధ్యక్షులుగా అయితాబత్తుల రాజశేఖర్(తెలుగురాష్ట్రం- అమలాపురం), మట్టపర్తి రవీంద్రనాథ్(విశాలాంధ్ర- కాట్రేనికోన), సహాయ కార్యదర్శులుగా చెరుకూరి లక్ష్మణస్వామి నాయుడు (ఆంధ్రజ్యోతి- అల్లవరం), కురుపూడి వెంకట్రావు (360 న్యూస్-మండపేట) ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా వై శ్రీనివాసరావు (హెచ్ఎంటివి- రామచంద్రపురం), మట్ట పర్తి హరికృష్ణ (ఆర్ టివి-ముమ్మిడివరం), వి దుర్గారావు (గోదావరి- ఐపోలవరం), భూపతి శ్రీనివాసరావు (బహు జన9 టివి-మామిడికుదురు), దార్లబాబు (రైతుస్టార్ ఛానల్-రామచంద్రపురం), కెబివి సత్యనారాయణ (విశ్వం వాయిస్- కొత్తపేట), నామాల వెంకటేశ్వరరావు (10 టివి- కొత్తపేట), నాగ ధనరాజు (వార్త- పి గన్నవరం), రత్నం (పెన్ పవర్- అమలాపురం), ఇళ్ళ శ్రీనాగరాజు (డి5 న్యూస్- రామచంద్రపురం) ఎన్నికయ్యారు.

ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ కార్యవర్గం : ఎపిఎంఎఫ్ అనుబంధంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా గుత్తు ల శ్రీనివాస్ (వి5 న్యూస్-ఉమ్మడి తూర్పుగోదావరి), ఉపా ధ్యక్షులుగా బసవా బలరామ్ (సివిఆర్ న్యూస్- ముమ్మిడి వరం), మట్టపర్తి జానకిరామయ్య (మాస్టర్ కీ న్యూస్- కొత్తపేట), కార్యదర్శిగా దంగేటి శ్రీనివాస్ (వైఎన్‌సి న్యూస్-అమలాపురం), సహాయ కార్యదర్శులుగా తోట జయరామారావు (ఎస్ఎల్‌టి న్యూస్-ముమ్మిడివరం), కన కాల శ్రీనివాసరావు (కెసిసి-రామచంద్రపురం), కోశాధి కారిగా ఎన్‌కెఎన్‌ఎస్‌పి ఆచార్యులు (99 టివి-ముమ్మిడి వరం), కార్యవర్గ సభ్యులుగా భీమవరపు సూర్యరాజు (డివి9-ముమ్మిడివరం), బొరుసు వెంకటరత్నం (99 టివి -పి గన్నవరం), ఎస్‌కె చిన్న దుర్గబాబు (బిఆర్‌కె న్యూస్- పి గన్నవరం), గుబ్బల ప్రసాద్ (బిఆర్‌కె న్యూస్-రాజోలు), బొమ్మిడి హరిబాబు (విజేత న్యూస్ అమలా పురం), కారు పల్లి శ్రీనివాస్ (విజేత న్యూస్-రాజోలు) ఎన్నికయ్యారు.

చిన్నపత్రికల కార్యవర్గం : ఎపిఎంఎఫ్ అనుబంధమైన స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా కోన సత్యనారాయణ (గోదావరి- అంబాజీ పేట), ఉపాధ్యక్షులుగా ఎన్ నారాయణరావు (గళమ్- అమలాపురం), కార్యదర్శిగా దడాల త్రిమూర్తులు (అఖండ భూమి-అమలాపురం), సహాయ కార్యదర్శిగా జివిఎస్ నారాయణ(వైజాగ్ ఎక్స్‌ప్రెస్- పి గన్నవరం), కోశాధి కారి గా వివి నరసింహారావు (మెట్రో వాయిస్-అమలాపురం) .

డయాబెటిక్ కిట్స్ పంపిణీ

విశాలాంధ్ర-తణుకు: స్థానిక రోటరీ క్లబ్‌లో ఆదివారం రాష్ట్ర వీవర్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వావిలాల సరళా దేవి ఆధ్వర్యంలో డయాబెటిక్ కిట్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. లైన్స్ క్లబ్ డయాబెటిక్ చైర్‌పర్సన్‌గా జిల్లాలో వున్న 73 లైన్స్ క్లబ్‌లకు వావిలాల సరళాదేవి 125 మందికి ఉచితంగా డయాబెటిక్ టెస్ట్ పరికరాల కిట్లలను పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా తణుకు శాసన సభ్యులు ఆరమిల్లి రాధా కృష్ణ , జిల్లా గవర్నర్ కాకరాల వేణు బాబు పాల్గొని కరపత్రాలను ఆవిష్కరిం చారు. అనంతరం జిల్లా గవర్నర్ కాకరాల వేణు బాబు, శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ చేతులమీదుగా వావిలాల సరళాదేవి జిల్లాలోని అన్ని క్లబ్ లకు కిట్స్ లను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ వావిలాల సరళాదేవి చేస్తున్న సేవలను ఆయన అభినందిం చారు, గవర్నర్ వేణు బాబు మాట్లాడుతూ లైన్ క్లబ్ ద్వారా ప్రజలకు వావిలాల చేస్తున్న సేవ అభినందనీయం అన్నారు.

లైన్ నాయకులు 1వైస్ గవర్నర్ పాపారావు నాయుడు ,మల్టీ ఫుల్ లీడర్ గట్టిం మాణిక్యాల రావు,2 వైస్ గవర్నర్ డాక్టర్ సుబ్బారావు ,డిస్ట్రిక్ట్ సెక్రెటరీ ఎమ్ శ్రీహరి , లైన్స్ నాయకులు కొరిపల్లి సత్యనారాయణ , కడియాల సూర్య నారాయణ, చీకటి శ్రీ నివాస్, స్వర్ణ క్లబ్ ప్రెసిడెంట్ శేషు బాబు, బూరుగుపల్లి వెంకట్రావు, దామెర సురేఖ, టిఎస్ పద్మావతి తదితరులు సరళాదేవిని అభినందించారు.

వైభవంగా శ్రీనివాసుని కళ్యాణం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : ఏడు శనివారముల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నమ్మకంతో వేలాది మంది భక్తులతో నిత్యం కలకలలాడే వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం స్వామివారి కళ్యాణోత్సవం అంగ రంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. అనంతరం స్వామి వారు కల్కి అలం కారంలో ఆలయ మాఢవీధులలో అశ్వవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మోత్స వాల్లో భాగంగా ఆదివారం స్వామి వారి కళ్యాణం ఆగమశాస్త్ర ప్రకారం ఆలయంలో శ్రీనివాసుని కళ్యాణం అంగరంగ వైభవంగా ఆగమ పండితులు నిర్వహించారు. శ్రీని వాసుని కళ్యాణం తిలకించేందుకు అశేషంగా భక్తులు. పాల్గొన్ని స్వామి వార్ని దర్శించు కున్నారు. ఈ కార్యక్రమాలన్ని వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం శ్రీమాన్ ఖండవల్లి రాజేశ్వర వర ప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో వేద పండితులు అర్చక బృందం రంగరంగ వైభవంగా గజవాహన సేవ నిర్వహించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ ఎన్ఎస్ చక్రధర రావు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షించారు. కోలాటాలు, కేరళ వాయి ద్యాలు, బ్యాండు మేళాలు, భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు, కాయల జగన్నాధం, ఎపుగంటి వెంకటేశ్వరరావు, కంఠంశెట్టి శ్రీనివాస్, మైగపుల గురవయ్య, బలుసు అశోక్, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా తులాభారం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి బాలదుర్గం ఆలయంలో ఆదివారం రెండుపటిక బెల్లం తులాభారం అంగరంగ వైభవంగా జరిగింది. ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తులాభారతం నిర్వహించారు నల్లజర్ల మండలం నల్లజర్ల గ్రామా నికి చెందిన నక్క రాజేష్ అరుణ దంపతుల కుమారుడు శ్రీ సాయి వెంకట సూర్య జోగేంద్ర నాయుడుకు పటికి బెల్లంతో తులాభారం నిర్వహించి అమ్మ వారికి మొక్కుబడి తీర్చు కున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పైడికొండల సత్యనారాయణ కోశాధికారి కామి శెట్టి దుర్గారావు, గారపాటి అప్పారావు , పెనమనేని వెంకటకృష్ణ, పైడికొండ శివయ్య కామిశెట్టి, మంగమాతు సీత, పైడికొండల వెంకటేశ్వరరావు, భక్తులు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో కోట సత్తెమ్మ

విశాలాంధ్ర - నిడదవోలు : తిమ్మ రాజుపాలెంలో వేం చేసి ఉన్న శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించినట్లు ఆలయ సహాయకమిషనర్, కార్యనిర్వహణధికారి వి.హరి సూర్య ప్రకాష్ తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీకోటసత్తెమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆదివారం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసారు. దర్శనం ద్వారా రూ 30,960లు, అన్నదానం రూ 9,653లు, ప్రసాదం వలన రూ 31,090లు, ఇతరటికెట్స్ రూ 69,548 లు, మొత్తము రూ 1,41,251లు భక్తుల ఆదాయం లభించినట్లు హరి సూర్యప్రకాశ్ తెలిపారు. భక్తులకు చేసిన ఏర్పాట్లను ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్, చైర్మన్ రవిశంకర్, ఆలయ సిబ్బంది పర్యవేక్షించినట్లు సూర్యప్రకాష్ తెలిపారు.

దళారులు, మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దు

రైతులకు జేసీ సూచన

విశాలాంధ్ర - అమలాపురం : దళారులు, మధ్యవర్తులను నమ్ముకొని మోసపోకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కల్పిస్తున్న కనీసం మద్దతు ధరకు విక్రయించుకొని ఆదాయాన్ని ఆర్జించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి ఆదివారం ఒక ప్రకటనలో రైతులకు సూచించారు. జిల్లాలో నవంబర్ 6వ తేదీ నుండి రైతు సేవ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలుకు 370 కేంద్రాలు ప్రారంభించారని అన్నారు. ఖరీఫ్ 2024-25 రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధరలు కల్పించాలనే లక్ష్యంతో ధాన్యం సేకరణలో నాణ్యత ప్రమాణాలకు లోబడి వున్న ధాన్యానికి కనీస మద్దతు ధర కల్పిస్తారని అన్నారు. గతంలో ఉన్న రాండమైజేషన్ ప్రస్తుతం లేదని రైతు తమకు ఇష్టం వచ్చిన రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించుకుని విక్రయించుకునే వెసులుబాటు ఉండ న్నారు. కనీస మద్దతు ధరలు ప్రస్తుత ఖరీఫ్లో సాధారణ రకం క్వింటాల్ ధాన్యానికి రూ.2300లు, 75 కేజీల ధాన్యానికి రూ.1725లు. గ్రేడ్ ఏ రకం క్వింటాల్ ధాన్యం రూ.2320లు, 75 కేజీల ధాన్యానికి రూ.1740లుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ధాన్యం కొను గోలు చేసే సమయంలో ప్రతి దశ లోను(ఐదు సార్లు) రైతుల మొబైల్ ఫోన్లకు సంక్షిప్త సందేశాలు పంపించడంతో పాటుగా ధాన్యాన్ని ప్రభుత్వానికి విక్రయించదలచిన తేది, సమయంతో కూడిన కూపన్ రైతుకు అంద జేయబడుతుందన్నారు. నిర్దేశించిన తేదిన సాంకేతిక నిపుణుడు రైతు కల్లం వద్దకు వచ్చి ధాన్యం నమూనాలను సేకరించి, కేంద్ర ప్రభుత్వం వారు నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను విశ్లేషిస్తారని అన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన రైతు, లేదా నామిని నుంచి బయోమెట్రిక్ వేలి ముద్రలు తీసుకోని, ధాన్యం వివరాలతో కూడిన రశీదు రైతుకు అందచేయబడుతుందన్నారు. ఈ వివరాలు అన్ని సమాచారం రూపంలో రైతు చరవాణికి సందేశం పంపబడుతుందన్నారు. సేకరించిన ధాన్యాన్ని రైతు కోరిన రైస్ మిల్లుకు జిపిఎస్ కోఆర్డినేట్స్తో కూడిన వాహనాలలో రవాణా చేయబడుతుందన్నారు. స్వీకరించిన ధాన్యం యొక్క వివరాలు నేరుగా రాష్ట్ర ప్రధాన కార్యాలయానికి పంపబడుతుందని అక్కడ నుంచే రైతు ఆధార్కు లింక్ అయిన బ్యాంకు ఖాతాకు నేరుగా సొమ్ము జమ చేయడం జరుగు తుందన్నారు. రైతులు బహిరంగ మార్కెట్లో తాము పండించిన ధాన్యానికి అధిక ధర లభించినట్లయితే అమ్ము కోవచ్చునని కానీ ధాన్యం పరిమాణ వివరాలను సంబంధిత రైతు సేవ కేంద్రాలలో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు.

మద్యం మత్తులో వ్యక్తి హత్య

విశాలాంధ్ర - మొగల్తూరు : మద్యం మత్తులో ముగ్గురు వ్యక్తుల మధ్య వివాదాలు చెలరేగడంతో ఒక వ్యక్తి హత్యకు గురైనట్లు ఎస్ఐ జి.వాసు ఆదివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మోడి గ్రామానికి చెందిన మారెళ్ళ రాంబాబు (48) శనివారం రాత్రి మద్యం సేవించేందుకు ముత్యాలపల్లి గ్రామానికి వెళ్ళాడు. మద్యంసేవించి వస్తుండగా మోడి సెంటర్లో రామాలయ పున నిర్మాణ సమావేశం జరుగుతోంది. ఇదే సమయంలో అక్కడికి వచ్చిన రాంబాబుకు అదే గ్రామానికి చెందిన జడు నాయుడు, మొగల్తూరు పంచాయతీ కొత్తకాయలతిప్ప గ్రామానికి చెందిన ఉంగరాల వీరన్నలు మధ్య వివాదం నెలకొంది. దీంతో ఆవేశానికి గురైన నాయుడు, వీరన్నలు రాంబాబు కొట్టడంతో తీవ్రగాయాలపాలయి మృతి చెందాడు. ఆదివారం ఉదయం కుటుంబ సభ్యులు గమనించి తమకు సమాచారం 'అందించడంతో ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టామన్నారు. మృతుడు భార్య వెంకట కుమారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. నిందితుల్లో జడ్డు నాయుడు పరారీలో ఉండగా, ఉంగరాల వీరన్న తమ అదుపులో ఉన్నాడని ఎస్ఐ తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

డిసెంబరులో కోరల్ జూబ్లీ వేడుకలు

విశాలాంధ్ర - భీమవరం: యూత్ హాస్టల్స్ భీమవరం యూనిట్ కోరల్ జూబ్లీ వేడుకల కమిటీ సమావేశం మంతెన వెంకట నరసింహ సీతారామరాజు, జూబ్లీ కన్వీనర్ గన్నాబత్తుల శ్రీనివాస్ సంయుక్త అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిట్ చైర్మన్ ప్రొఫెసర్ మట్ల పూడి సత్యనారాయణ సమావేశం వివరాలను వెల్లడించి మాట్లాడుతూ డిసెం బర్ 15వ తేదీన త్యాగరాజు భవనంలో నిర్వహిస్తున్న కోరల్ జూబ్లీ ఉత్సవా లకు రాష్ట్రాల నుండి వంద మంది ప్రతినిధులు వస్తున్నారని వారికి ఒక రోజు జిల్లా లోని ప్రముఖ పర్యాటక కేంద్రాలను పరిచయం చేస్తూ "లోకల్ టూర్" ఏర్పాటు చేస్తున్నామన్నారు. జూబ్లీ వేడుకల సందర్భముగా, అతిథులకు భోజన ఏర్పాట్లు చేయుటకు అయ్యే రెండు లక్షల రూపాయలు ఖర్చు మంతెన నరసింరాజు, ఉదయం అల్పాహారం నిమిత్తం అయ్యే ఖర్చు జూబ్లీ కన్వీనర్, గన్నాబత్తుల శ్రీనివాస రావు, సాంస్కృతిక, వ్యాస రచనలలో పాల్గొన్న విజేతలకు విద్యార్థులకు గన్నాబత్తుల పెద తాత చారిటబుల్ ట్రస్టు సమకూర్చారన్నారు. ఎస్.ఆర్.కె.ఆర్.ఇంజనీరింగ్ కళాశాల, చినఅమిరం కు చెందిన రాట్నల సత్యవతి చారిటబుల్ ట్రస్టు రు.50 వేలు చొప్పున విరాళాలు అందచేశారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ కట్రేడ్డి సత్యనారాయణ, బోణం పాండురంగ రావు, తాళ్లపూడి గాంధీ, కటికరెడ్డి వెంకట రత్నం, సరిపిడకల రామారావు, చెరుకువాడ రంగసాయి, జాసపాటి మధుసూధన రావు, బోండా శ్రీరామ్, నందమూరి రాజేష్, బొండా రాంబాబు, డాక్టర్ సాగి సత్యనారాయణ రాజు, భట్టిప్రోలు శ్రీనివాసరావు, సత్తిబాబు పాల్గొన్నారు.

విలువలతో కూడిన జర్నలిజాన్ని అందించాలి

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : జర్నలిస్టులు విలువలతో కూడిన జర్నలిజాన్ని ప్రజలకు చేరువయ్యే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నేత ముదునూరి మురళీకృష్ణంరాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు ప్రత్తిపాడు రాగూర్ నియోజవర్గ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలోని సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా దొడ్డ వీరన్న అనే బాబ్జి (10టీవీ), అధ్యక్షుడిగా నిమ్మల హరి బాబు (టీవీ-5), ఉపాధ్యక్షుడిగా మణుగుల రామ కృష్ణ (టీవీ-9), కార్యదర్శిగా దొడ్డి శ్రీనివాస్ (99టివి), ఉప కార్యదర్శిగా దేవరపు మధు (బిగ్ టీవీ), కోశాధికారిగా చిలికోటి సుధీర్ (సాక్షిటీవీ) కార్యవర్గ సభ్యులుగా పెంటకోట సాయిబాబు (రాజ్ న్యూస్) శరకణం నాగేంద్రబాబు (ఐ న్యూస్), దొంతంశెట్టి సతీష్ (ఆర్ టివి), తొగరా సూరిబాబు (బిఆర్ కే న్యూస్)ను ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గానికి "ప్రత్తిపాడు రాగూర్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్"గా నామకరణం చేశారు. అనంతరం ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ సభ్యులను వైసీపీ నేత మురళీకృష్ణంరాజు దుశ్శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ ప్రత్తిపాడు రాగూర్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

పంచాయతీ రాజ్ ఇంజనీర్స్ అసోసియేషన్ కార్యవర్గ ఏకగ్రీవ ఎన్నికలు

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం అర్అండ్బి మీటింగ్ హాలులో పంచాయతీ రాజ్ డిప్లొమా ఇంజనీర్ల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కె రమేష్ ఇంజినీర్స్ అసోసియేషన్ సెక్రటరీ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. రాష్ట్ర అధ్యక్షులు కె రవీంద్ర ముఖ్య అతిథిగా సాధారణ సమావేశానికి హాజరయి ఇంజినీర్స్ సీసీ రోడ్లను నాణ్యతతో ఇంజనీరింగ్ అసిస్టెంట్స్తో నిర్మించాలని కోరారు. ప్రభుత్వం 50% ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలనీ కోరారు. అబ్బిరైర్ ఫైనాన్స్ సెక్రటరీగా మురళి వ్యవహరించారు. నూతన ప్రెసిడెంట్ డి వీరభద్రరావు, జనరల్ సెక్రటరీ వి రమేష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పీఏస్ రాజకుమార్, కోశాధికారి ఎంఎస్ఎల్ సంధ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ కేవివి సత్యనారాయణలకు స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్యం రాంబాబు శుభాకాంక్షలు అందజేశారు. జిల్లాలోని పిఆర్ డిప్లొమా ఇంజనీర్స్ హాజరై సమావేశాన్ని జయప్రదం చేశారు.

రాగూర్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ లోగో ఆవిష్కరణ

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లాలో మెట్ట ప్రాంతమైన ప్రత్తిపాడు నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ "ప్రత్తిపాడు రాగూర్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్" లోగోను ఆవిష్కరించారు. ఈ మేరకు ప్రత్తిపాడులోని నూతనంగా ప్రత్తిపాడు రాగూర్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలోని సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా దొడ్డ వీరన్న అనే బాబ్జి (10 టీవీ), అధ్యక్షుడిగా నిమ్మల హరిబాబు (టీవీ-5), ఉపాధ్యక్షుడిగా మణుగుల రామకృష్ణ (టీవీ-9), కార్యదర్శిగా దొడ్డి శ్రీనివాస్ (99టివి), ఉప కార్యదర్శిగా దేవరపు మధు (బిగ్ టీవీ), కోశాధికారిగా చిలికోటి సుధీర్ (సాక్షిటీవీ) కార్యవర్గ సభ్యులుగా పెంటకోట సాయిబాబు (రాజ్ న్యూస్) శరకణం నాగేంద్రబాబు (ఐ న్యూస్), దొంతంశెట్టి సతీష్ (ఆర్ టివి), తొగరా సూరిబాబు (బిఆర్ కే న్యూస్)ను ఎన్నుకున్నారు. అనంతరం ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ సభ్యులను ఎమ్మెల్యే సత్యప్రభ సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క రికి ఇళ్ల స్థలాలను మంజూరయ్యేవిధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే విలువలతో కూడిన జర్నలిజాన్ని ప్రజలకు అందివ్వాలని ఆమె కోరారు.

వాడవాడలా గంగానమ్మ సంబరాలు

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు : శ్రీ గంగానమ్మ అమ్మవారి సంబరాలను వాడవాడలా అత్యంత వైభవంగా నిర్వహించడం సంతోషాన్నిచ్చిందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. ఏలూరులో వివిధ ప్రాంతాల్లో శ్రీ గంగానమ్మ అమ్మవారి స్నాన సంబర మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. దీనిలో భాగంగా ఏలూరు 34వ డివిజన్ పవర్పేటలో వేంచేసియున్న శ్రీ విజయ గణపతి ఆలయం వద్ద ఆదివారం శ్రీ గంగానమ్మ సంబరాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సంబర మహోత్సవాల్లో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, మీనా దంపతులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్నాన సంబరాల్లో మాజీ ఎమ్మెల్యే బడేటి బుజ్జి సతీమణి బడేటి రేణుక కూడా ఎమ్మెల్యేతో పాల్గొన్నారు. తొలుత వారికి ఉత్సవాల నిర్వాహకులు, స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ అనాధిగా వస్తోన్న ఆచారంలో భాగంగా శ్రీ గంగానమ్మ అమ్మవారి స్నాన సంబర మహోత్సవాలను ప్రజలంతా ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో తాను పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్న ఆయన సంబరాలను ఘనంగా నిర్వహించిన ఉత్సవాల నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికి మరిన్ని మేళ్ళు జరగడంతో పాటూ అభివృద్ధి పనులు కూడా శరవేగంగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్ఛార్జ్ దాకారపు రాజేశ్వరరావు, కార్పొరేటర్ యర్రంశెట్టి సుమన్, కందుకూరి రవికుమార్, నౌడూరి వాసు తదితరులు పాల్గొన్నారు.